RNI-TGBIL/25/A1275

ప్రజా తెలుగు శక్తి

www.prajatelugushakthi.com

TELUGU DAILY

TV15 A Voice Of Truth.....

సంపుటి (Volume) :01 సంచిక (Issue) :255 ఎడిటర్ : SDతాజ్ బాబా పేజీలు : 08, వెల. 5రూ/ ఆదివారం-01- అక్టోంబర్ - 2026

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు..



- కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నవంబర్ 2వ తేదీన పర్యటించనున్నారు.
- రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఖరారైంది.

హైదరాబాద్, అక్టోబరు 31 : కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నవంబర్ 2వ తేదీన పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఖరారైంది.

దావోస్ వేదికగా సీఎం విజయ్ సరికొత్త చరిత్ర.. తమిళనాడు నుంచి తొలి ముఖ్యమంత్రిగా రికార్డు..!

- తమిళనాడు పారిశ్రామిక అభివృద్ధిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ముఖ్యమంత్రి విజయ్ కీలక ముందడుగు వేశారు.
- స్విట్జర్లాండ్‌లోని దావోస్ నగరంలో జరగనున్న ప్రతిష్టాత్మక ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సుకు ఆయన హాజరుకానున్నారు.



ఢిల్లి : టీవీకే వర్గాలు ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో పదవిలో ఉన్న ఒక ముఖ్యమంత్రి దావోస్ సదస్సుకు వెళ్లడం ఇదే ప్రథమం. గతంలో డీఎంకే ప్రభుత్వ హయాంలో పరిశ్రమల మంత్రులు తంగం తెన్నరసు, టీఆర్‌బీ రాజా మాత్రమే ఈ సదస్సుకు హాజరయ్యారు. తాజా పర్యటన ద్వారా ప్రపంచ దిగ్గజ సంస్థల అధినేతలతో సీఎం స్వయంగా సమావేశమై, రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేలా ఒప్పించనున్నారు. ఇటీవల లండన్ పర్యటన ముగించుకున్న విజయ్, ఇప్పుడు దావోస్ వేదికగా తమిళనాడును ప్రధాన ఆకర్షణగా నిలపాలని భావిస్తున్నారు.

కేంద్రంపై టీవీకే విమర్శలు.. లక్ష కోట్ల లక్ష్యం

పెట్టుబడుల ఆకర్షణ విషయంలో ప్రభుత్వం మిగతా..2లో

ఇండీ కూటమి మాక్ పార్లమెంట్ సీఈసీపై అభిశంసన తీర్మానం

- దిల్లీలో కాంగ్రెస్ మాక్ పార్లమెంట్ నిర్వహించింది.
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టింది.



ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల కమిషన్‌ను నడుపుతున్నారని రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీనివల్ల దేశంలో సామాన్యుడి ఓటు హక్కు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేయాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను నిలిపివేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. శనివారం దిల్లీలోని ఖర్గే అధికారిక నివాసంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షతన ప్రతిపక్ష ఇండీ కూటమి 'మాక్ పార్లమెంట్' సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ 'బహిరంగ ప్రజా అభిశంసన' తీర్మానం ప్రవేశపెట్టింది. అనంతరం ఖర్గే మాట్లాడుతూ, సీఈసీ కుమార్‌పై 'ఆరోపణలను' మిగతా..2లో

తెలంగాణలో క్రాప్ హాలిడేపై మంత్రి తుమ్మల క్లారిటీ



- రాష్ట్రంలో క్రాప్ హాలిడేపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు.
- తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు.

హైదరాబాద్, అక్టోబరు 31 : రాష్ట్రంలో క్రాప్ హాలిడేపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు. (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. క్రాప్ హాలిడేపై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని.. రైతులు ఈ విషయాన్ని నమ్మొద్దని అన్నారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్త విపత్తు అని..

తాగునీటి కోసం రూ.120 కోట్లు.. మంత్రి సీతక్క కీలక నిర్ణయం

- ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు
- నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు
- ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు
- బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు
- స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం



హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మిగతా..2లో

ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా? ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్



- బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ
- రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వస్తే నిబంధనలు మార్చడంపై ప్రశ్నలు
- ఉద్యోగుల ఆందోళనలను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపాటు

హైదరాబాద్ : ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు జాతి సంపదని, వాటి విలువను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి అమ్మజూపడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పలు కీలక ప్రశ్నలు సంధించారు. "ఐడీబీఐ బ్యాంకు విలువను తక్కువగా అంచనా వేస్తున్నారనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి.

రాప్తాడు విద్యార్థినిపై దాడి ఘటన.. తీవ్రంగా ఖండించిన ఏపీ మంత్రులు



రాప్తాడు జెడ్పీ స్కూల్‌లో టెన్త్ విద్యార్థినిపై ఓ ఉన్మాది రంపంతో దాడి చేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది.

ఈ ఘటనపై ఏపీ మంత్రులు స్పందిస్తూ.. తీవ్రంగా ఖండించారు.

అమరావతి, అక్టోబర్ 31: రాప్తాడు జెడ్పీ స్కూల్‌లో టెన్త్ విద్యార్థినిపై ఓ ఉన్మాది రంపంతో దాడి చేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనపై ఏపీ మంత్రులు స్పందిస్తూ.. తీవ్రంగా ఖండించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిస్తుందని హామీ ఇచ్చారు. రాప్తాడు ఘటన చాలా దురదృష్టకరమని హోంమంత్రి అనిత అన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిగతా..2లో

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్



అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో ఐదు రోజుల వర్ష సూచన

నేటి నుంచి నవంబర్ 4 వరకు వానలు కురిసే అవకాశం

హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం

హైదరాబాద్: అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేటి నుంచి నవంబర్ 4వ తేదీ వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. దీని ప్రభావంతో ఈరోజు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మిగతా..2లో

ఏపీకి మరో తుఫాన్ ముప్పుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.
- తుఫాన్ గమనంపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఆదేశించారు.

అమరావతి, అక్టోబరు 31: రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. తుఫాన్ గమనంపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఆదేశించారు. ఆర్నబ్ తుఫాన్ విధ్వంసం అనంతరం జరుగుతోన్న

ఏపీకి మరో వాయు'గండం' - రేపు సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం

- ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న అండమాన్, నికోబార్ దీవుల ప్రాంతాలలో తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడింది.
- రానున్న 12 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారి, తుపానుగా మారే అవకాశం ఉంది.

కోస్తాంధ్రకు మరో వాయు'గండం'

అమరావతి : ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న అండమాన్, నికోబార్ దీవుల ప్రాంతాలలో తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారింది. దక్షిణ, ఉత్తర అండమాన్ సముద్రం, అండమాన్, నికోబార్ దీవుల పరిసరాల్లో ఉన్న అల్పపీడనం పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉంది. మిగతా..2లో

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థిని బెంగళూరు తరలింపు..



- గ్రీన్ చానల్ ఏర్పాటుకు లోకేశ్ చొరవ
- ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినిక
- మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలింపు
- మంత్రి నారా లోకేశ్ చొరవతో మెరుగైన వైద్యం ఏర్పాట్లు
- బెంగళూరు మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన లోకేశ్
- గ్రీన్ ఛానల్ కోసం కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు
- అధికారులు, వైద్యులతో ఎప్పటికప్పుడు సమీక్ష

అమరావతి : అనంతపురం జిల్లా రాప్తాడులోని జడ్పీ హైస్కూల్‌లో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థిని బెంగళూరు తరలింపు.. గ్రీన్ చానల్ ఏర్పాటుకు లోకేశ్ చొరవ

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో ఈ ఏర్పాట్లు చకచకా జరిగాయి. బాలికను బెంగళూరులోని ప్రఖ్యాత మణిపాల్ ఆస్పత్రిలో చేర్పించి, అత్యుత్తమ వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్, విద్యార్థినిని బెంగళూరు తరలించడానికి ముందే మణిపాల్ ఆసుపత్రికి చెందిన ఉన్నతస్థాయి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వివరించి, సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించాలని వారిని కోరారు. అంతేకాకుండా, అంబులెన్స్ వేగంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆసుత్రికి చేరుకునేందుకు వీలుగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కర్ణాటక ప్రభుత్వంతో మంత్రి లోకేశ్ నేరుగా సంప్రదింపులు జరిపారు. దాడి ఘటన తెలిసిన క్షణం నుంచే మంత్రి లోకేశ్.. పోలీసు, విద్య, జిల్లా అధికార యంత్రాంగాలను అప్రమత్తం చేశారు. ప్రతిక్షణం అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించారు. బాధితురాలికి మెరుగైన వైద్య సహాయం అందించడమే ఏకైక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, వైద్యులతో సమన్వయం చేసుకుంటూ బెంగళూరు తరలింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఏపీకి మరో తుఫాన్ ముప్పుపై
అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పునరుద్ధరణ పనులు, వాతావరణ పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఈరోజు (శనివారం) సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కేంద్రంలో సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంవాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో వాయుగుండం ఏర్పడినట్లుగా సీఎంకు అధికారులు వివరించారు. రేపటికి ఈ వాయుగుండం తుఫాన్‌గా బలపడే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని గుంటూరు నుంచి దిగువ ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో వర్షాలకు ఆస్కారం ఉందని అధికారులు తెలిపారు. నవంబర్ 2, 3, 4 తేదీల్లో చాలా చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్, రాడార్ల సాయంతో ముందస్తుగా తుఫాన్ గమనాన్ని అంచనా వేసి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షకు ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విద్యుత్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సహా వివిధ టెలికాం ఆపరేటర్ల ప్రతినిధులు హాజరయ్యారు.

తాగునీటి కోసం రూ.120 కోట్లు..
మంత్రి సీతక్క కీలక నిర్ణయం

మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన..
పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్

మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని అంచనా వేసింది. ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నవంబర్ 2న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో, నవంబర్ 3న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచించారు.


దావోస్ వేదికగా సీఎం విజయ్ సరికొత్త చరిత్ర..
తమిళనాడు నుంచి తొలి ముఖ్యమంత్రిగా రికార్డు..!

విఫలమవుతోందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను టీవీకే అధికార ప్రతినిధి ఎం. సత్యకుమార్ తీవ్రంగా ఖండించారు. విదేశీ పెట్టుబడులు రాబట్టడంలో కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖల నుంచి తమిళనాడుకు తగిన సహకారం అందడం లేదని ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తున్నంత ప్రాధాన్యతను తమిళనాడుకు ఇవ్వడం లేదని విమర్శించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. కేంద్రం నుంచి ఆశించిన సహకారం లేనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తితో దాదాపు లక్ష కోట్ల రూపాయల విలువైన పెట్టుబడుల హామీలను సాధించగలిగిందని టీవీకే స్పష్టం చేసింది. ఈ ఒప్పందాలను త్వరితగతిన క్షేత్రస్థాయి పరిశ్రమలుగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపింది. రాష్ట్రంలో ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్న పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను మరింత విస్తరించేలా ప్రోత్సహించడం కూడా ఈ వ్యూహంలో భాగమని పేర్కొంది. దావోస్ వేదికపై విజయ్ పర్యటన ద్వారా అంతర్జాతీయ పెట్టుబడిదారుల్లో సరికొత్త భరోసా ఏర్పడుతుందని, తమిళనాడు సరికొత్త పారిశ్రామిక హబ్‌గా ఎదుగుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా?
ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్

రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వచ్చినప్పుడు నిబంధనలు, మదింపు పద్ధతులను ఎందుకు మార్చారు? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు?“ అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో బ్యాంకుకు అత్యంత విలువైన భూములు, స్థిరాస్తులు ఉన్నాయని, వాటి విలువను సరిగ్గా లెక్కించారా? లేదా? అని నిలదీశారు. “ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేటుపరం చేసే ముందు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలి. ఇంత తొందర ఎందుకు?“ అని ఆయన అన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా
తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు..



2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. బేగంపేట నుంచి కాకతీయ హోటల్‌కు వెళ్లనున్నారు. 4గంటల వరకు కాకతీయ హోటల్‌లో కేంద్ర హోం మంత్రి బసచేయనున్నారు. 4గంటలకు బాబా జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు నిర్వహించనున్న ర్యాలీలో అమిత్ షా పాల్గొననున్నారు. 5 గంటల నుంచి 5:30 వరకు ఎంజే మార్కెట్ వద్ద జరిగే కార్నర్ మీటింగ్‌కు అమిత్ షా హాజరుకానున్నారు. అనతరం 6గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4గంటల వరకు ఉన్న రిజర్వ్ షెడ్యూల్‌లో రాష్ట్రంలోని ప్రముఖులను కేంద్ర హోం మంత్రి కలిసే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ ముఖ్య నేతలతో కూడా అమిత్ షా భేటీ అయ్యే ఛాన్స్ ఉంది.

ఏపీకి మరో వాయు‘గండం’ - రేపు సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం

మొదటి పేజి తరువాయి

ఇది రాగల 12 గంటల్లో ఇదే ప్రాంతంలో పశ్చిమ-వాయవ్య దిశగా పయనించి తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఎక్కువగా ఉంది. ఆ తర్వాత ఇది మరింత తీవ్రమై రేపు సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం కనిపిస్తోంది. తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకు వస్తుండటంతో వాతావరణ శాఖ కోస్తా ఆంధ్రప్రదేశ్‌కు హెచ్చరికలు జారీ చేసింది. రేపు కోస్తా తీర ప్రాంతాల్లో కొన్ని చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 2, 3 తేదీల్లో వాయుగుండం తీరానికి బాగా దగ్గరగా రావడం వల్ల కొన్ని జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికను జారీ చేసింది. ఈ వాయుగుండం ప్రధానంగా దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు సరిహద్దులపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. నెల్లూరు, తిరుపతి, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో రేపు రాత్రి నుంచి నవంబర్ 3 వరకు అత్యధిక ప్రభావం ఉండే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఉత్తర కోస్తాలోని విశాఖపట్నం, కాకినాడ, గోదావరి



జిల్లాల్లో సైతం నవంబర్ 2, 3 తేదీల్లో విస్తారంగా వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో సముద్రం చాలా కల్లోలంగా ఉంటుంది. రేపటి నుంచి నవంబర్ 4 వరకు రాష్ట్రం తీరం వెంబడి పశ్చిమ- మధ్య బంగాళాఖాతంలోకి మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. 13 జిల్లాల్లో వర్షాలు: శనివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, మార్కాపురం, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో చెదురుమదురు వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఎల్లో అలర్ట్ జారీ: మరో 3 గంటల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురవనున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన గాలులకు అవకాశముందని పేర్కొంది. గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండడంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా శుక్రవారం సాయంత్రం 6 గంటల నాటికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నగరంలో 91.5 మి.మీ., పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 81.2, అనకాపల్లి జిల్లా చోడవరంలో 80.2, కాకినాడ జిల్లా వేలంగిలో 76.9, కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 76.7, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురులో 54.2, అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో 52.5మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైందని పేర్కొంది.

ఇండీ కూటమి మాక్ పార్లమెంట్ - సీఈసీపై అభిశంసన తీర్మానం

మొదటి పేజి తరువాయి

సభలో చదివి వినిపించారు. జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహానికి పాల్పడ్డారని ఖర్గే ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేసి ఆయనను ఆ పదవిలో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సీఈసీని తొలగించాలని కోరుతూ ప్రతిపక్ష ఎంపీలు ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభలలో ప్రతిపాదనలు ప్రవేశపెట్టారని, కానీ తమ నోటీసులను స్వీకరించలేదని ఖర్గే చెప్పారు. అందువల్లే ఈ సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ‘రాజ్యాంగ సంస్థ గౌరవాన్ని కాపాడటానికే ఈరోజు ఈ ప్రతిపాదనను తీసుకువచ్చాం. సీఈసీపై మాకు ఎలాంటి వ్యక్తిగత విద్వేషం లేదు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పనిచేయాలని మేం కోరుకుంటున్నాం. 2014 నుంచి అధికారంలో కొనసాగేందుకు మోదీ ప్రభుత్వం అన్ని కుట్రలు చేస్తోంది. 2023 చట్టం కల్పిస్తున్న రక్షణ కారణంగానే సీఈసీ ఓటు చోరీకి పాల్పడుతున్నారు. సర్ ప్రక్రియ ద్వారా దేశంలో ఉద్దేశపూర్వకంగానే 14 కోట్ల మంది ఓట్లను తొలగించారు. ఈ చట్టం ఆయనకు అన్ని విధాల చర్యల నుంచి రక్షణ కల్పిస్తోంది. 145 మంది ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేసి, వారిని సభా కార్యకలాపాలలో పాల్గొనకుండా నిరోధించిన తర్వాత ఈ చట్టాన్ని ఆమోదించారు. అందుకే దీన్ని వెంటనే రద్దు చేయాలి. సర్ ప్రక్రియను నిలిపివేసి అక్రమంగా తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి. దేశంలో ఎన్నికలు ఏవైనా సరే వాటిని బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలి. ఇవే ఇండీ కూటమి ప్రధాన డిమాండ్లు‘ అని ఖర్గే అన్నారు. లోక్‌సభను పోలి ఉన్నట్లుగా ఈ మాక్ పార్లమెంట్ వేదికను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ఇండీ కూటమి నేతలు,



ప్రతిపక్ష ఎంపీలు హాజరయ్యారు.

రాప్తాడు విద్యార్థినిపై దాడి ఘటన.. తీవ్రంగా ఖండించిన ఏపీ మంత్రులు

మొదటి పేజి తరువాయి



విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామన్నారు. విద్యార్థిని అతి త్వరగా కోలుకోవాలని భావిస్తున్నామని.. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హోంమంత్రి భరోసా ఇచ్చారు.

బాలికపై రంపంతో దాడి బాధాకరం: మంత్రి సవిత

రాప్తాడులో బాలికపై దాడి ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ జగదీశ్‌తో ఫోన్లో మాట్లాడారు. నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని ఆదేశించారు. నిందితుడు ఎంతటివాడైనా, ఏ పార్టీ వాడైనా ఉపేక్షించొద్దని తెలిపారు. క్షమించరాని నేరానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. మహిళలు, బాలికల భద్రతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళలవైపు ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడేలా కఠినంగా శిక్షించాలన్నారు. తరగతి గదిలోనే విద్యార్థినిపై రంపంతో దాడి చేయడం బాధాకరమన్నారు. చదువుల తల్లి ఒడి విద్యార్థిని రక్తంతో తడవడం ఆవేదనకు గురిచేస్తోందని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

నిందితుడిపై చట్టపరమైన చర్యలు: మంత్రి టీజీ భరత్

రాప్తాడులో విద్యార్థినిపై అమానుష దాడి ఘటనపై మంత్రి టీజీ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినిపై రంపంతో దాడి ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి టీజీ భరత్ సూచించారు.

బాలికపై దాడి కలచివేసింది: మాధవ్

రాప్తాడులో బాలికపై దారుణం కలచివేసిందని.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆడపిల్లలు, మహిళల జోలికి రావాలంటే భయపడేలా చట్టాన్ని అమలు చేయాలన్నారు. పిల్లల భద్రతలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా బాధ్యత వహించాల్సిందే అని పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు.

ఘటనపై తక్షణమే స్పందించిన ఏపీ మహిళా కమిషన్

రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి ఘటనపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ స్పందించారు. దాడిని అడ్డుకునే క్రమంలో గాయపడిన మరో విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపైనా చైర్‌పర్సన్ ఆరా తీశారు. బాధిత విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై మహిళా కమిషన్ ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటోంది.

తెలంగాణలో క్రాప్ హాలిడేపై మంత్రి తుమ్మల క్లారిటీ

మొదటి పేజి తరువాయి

ఈ విషయంలో ముందస్తు జాగ్రత్తలను తాము తీసుకుంటున్నామని తెలిపారు. ఆరు నెలలుగా రైతన్నలకు ఎల్‌నినోపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి, సమీకృత పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు.

రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి..

ప్రతి వారం వాతావరణం, వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను అన్నదాతలకు చేరవేస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతులకు సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 365 మండలాలను



కరవు మండలాలుగా ప్రకటించి, రైతన్నలకు అండగా తమ ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అన్నదాతలకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తోందని తెలిపారు. రైతన్నలను నష్టాల నుంచి కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం వస్తోందని.. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కల్పిస్తోందని వెల్లడించారు. నవంబర్ నుంచి మార్చి వరకు మొత్తం 35.21 లక్షల ఆయిల్‌పామ్ మొక్కలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

ఆ భూమిలోనే అయోధ్య రామమందిరం నిర్మించారా? తేల్చాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్

గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన భూమిలోనే అయోధ్య రామమందిర నిర్మాణం జరిగిందా? లేదా? అన్నది తేల్చాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

అయోధ్య రామమందిరాన్ని 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అదే స్థలంలో నిర్మించారా? లేదా? అనేది నిర్ధరించేందుకు ఒక కమిటీ లేదా కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. 2019 నవంబర్ 9న సుప్రీంకోర్టుకు చెందిన ఐదుగురు న్యాయమూర్తులు కలిగిన రాజ్యాంగ ధర్మాసనం చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అయోధ్యలోని వివాదాస్పద స్థలంలో ఒక ట్రస్ట్ ద్వారా రామమందిర నిర్మాణం చేపట్టేందుకు మార్గాన్ని సుగమం చేసింది. అంతేకాదు, సున్నీ వక్ఫ్ బోర్డుకు మసీదు నిర్మాణం కోసం ప్రత్యామ్నాయంగా 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం ఏకగ్రీవంగా ఇచ్చిన ఈ తీర్పు ప్రకారం, కూల్చివేసిన బాబ్రీ మసీదు ఉన్న 2.77 ఎకరాల వివాదాస్పద భూమిని కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలో ఉంచుకోవాలి. ఆ తర్వాత ఆలయ నిర్మాణ బాధ్యతలు తీసుకున్న ట్రస్టుకు మూడు నెలల్లోపు ఆ భూమిని అప్పగించాలి. పిటిషన్ లో ఏముంది? సుప్రీంకోర్టు వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, ‘శ్రీరామ జన్మభూమి కేసు ట్రస్ట్ ‘ ఈ పిటిషన్ దాఖలు చేసింది. కాగా, ఈ పిటిషన్ నవంబర్ 2న విచారణకు రానుంది. దీనిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం విచారణ చేయనుంది. ప్రస్తుతం దాఖలైన పిటిషన్ లో, సుప్రీంకోర్టు గతంలో ఏ భూమిపై రామమందిరం కట్టాలని నిర్దేశించిందో, అందులోనే రామమందిర నిర్మాణం జరిగిందా? లేదా? అని నిర్ధరించాలని కోరారు. అలాగే సదరు భూమికి సంబంధించి స్వతంత్ర సర్వే లేదా సరిహద్దు గుర్తింపు చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగా, ఆ భూమి కచ్చితమైన సరిహద్దులు, కోఆర్డినేట్లు, విస్తీర్ణం, స్థానాన్ని గుర్తించాలని అభ్యర్థించారు. “ప్రస్తుతం నిర్మించిన లేదా అభివృద్ధి చేసిన ఆలయం, ఈ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అదే స్థలంలో ఉందా, లేదా అనేది నిర్ధరించాలి. ఇందుకోసం సర్వోన్నత ధర్మాసనం



ఒక స్వతంత్ర కమిటీ లేదా కమిషన్ ను ఏర్పాటు చేయాలి. ఇందులో సర్వే, రెవెన్యూ, పురావస్తు, ఇతర రంగాలకు చెందిన నిపుణులు ఉండాలి. ఒకవేళ వారి పరిశీలనతో, గతంలో సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న ప్రాంగణానికి, ఆలయం నిర్మించిన ప్రాంగణానికి మధ్య ఏమైనా గణనీయమైన వ్యత్యాసాలు కనిపిస్తే, 2019 నాటి తీర్పును యథాతథంగా అమలు చేసేలా తగిన ఆదేశాలు జారీ చేయాలి“ అని ఈ పిటిషన్ లో కోరారు. “ఆలయ ప్రాంగణాన్ని గుర్తించడం, సరిహద్దులను నిర్ణయించడం, అభివృద్ధి చేయడానికి సంబంధించిన అన్ని అసలు పత్రాలు, మ్యాప్ లు, ప్రణాళికలు, సర్వేలు, రికార్డులను భద్రపరచాలి. అలాగే వాటిని న్యాయస్థానం ముందు ఉంచాలని సంబంధిత అధికారులను, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టును ఆదేశించాలి“ అని ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. కాగ్ చేత ఆడిట్ చేయించాలి! “ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే భక్తుల కోసం అవసరమైన సౌకర్యాలను కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలి. అలాగే విరాళాలు, కానుకలు, రసీదుల వివరాలను ప్రతిరోజూ డిజిటలైజ్ చేసి, వాటిని నిరంతరం ప్రదర్శించాలి. అలాగే నిధులు దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ‘కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా‘ (కాగ్) చేత ఏటా ఆడిట్ నిర్వహించాలి“ అని సదరు పిటిషన్ లో అభ్యర్థించారు.

ఇంతకీ ఏమిటీ వివాదం?

అయోధ్యలోని వివాదాస్పద స్థంలో 16వ శతాబ్దానికి చెందిన బాబ్రీ సమీదు ఉండేది. 1992 డిసెంబర్ 6న హిందూ కరసేవకులు దీనిని కూల్చేశారు. దీనితో అక్కడ మతపరమైన అల్లర్లు చెలరేగాయి, కేసులు నమోదు అయ్యాయి. 2010లో అలహాబాద్ హైకోర్టు, అయోధ్యలోని 2.77 ఎకరాల భూమిని సున్నీ వక్ఫ్ బోర్డుకు, నిర్మోహి అఖారా, రామ్ లల్లా అనే మూడు పక్షాలకు సమానంగా పంచాలని తీర్పునిచ్చింది. దీనిపై వచ్చిన 14 అప్పీళ్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపి 2019లో చారిత్రాత్మక తీర్పునిచ్చింది. సదరు వివాదాస్పద భూమిలో రామమందిర నిర్మాణం చేపట్టడానికి మార్గం సుగమం చేసింది.

ప్రజా తెలుగు శక్తి
TELUGU DAILY

సంపాదకీయం

మదరాసు తెలుగు బావుటా... అమరజీవి స్మారక భవనం

మద్రాసు నగరంలో మైలాపూర్‌లోని లజ్ కార్నర్ సమీపాన, రాయపేట హైరోడ్‌లో గల 126వ నెంబరు ఇంట్లో ఆంధ్రరాష్ట్ర సాధనకై పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష చేశారు. 1952 అక్టోబర్ 19న ప్రారంభించిన దీక్ష 58వ రోజున... డిసెంబర్ 15 రాత్రి 11 గంటల 20 నిమిషాలకు తనువు చాలించారు. ఫలితంగా 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. 1953 అక్టోబర్ 1న ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత... పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన స్థలం ఉన్న ఇంటిని కొనుగోలు చేయాలని నిర్ణయించారు. అయితే ఏడాది లోపే ప్రకాశం ప్రభుత్వం పడిపోవడంతో అది అక్కడితోనే ఆగిపోయింది. 1956 నవంబర్ 1న భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాట్లలో భాగంగా కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పాటు నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపుదిద్దుకుంది. బులుసు సాంబమూర్తి, తెన్నేటి విశ్వనాథం పూనికతో నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు ప్రాయోపవేశం చేసిన ఇంటిని కొనుగోలు చేసింది. ఈ ఇంటిలోనే 'పొట్టి శ్రీరాములు మిషన్' కార్యక్రమాలు నిర్వహించేవారు. 1958లో దీనిని 'పొట్టి శ్రీరాములు ట్రస్ట్ సమితి'గా మార్చారు. ప్రకాశం పంతులుకు కొంతకాలం కార్యదర్శిగా పనిచేసిన వై.ఎస్ శాస్త్రికి ఈ కార్యక్రమాల బాధ్యతను అప్పజెప్పారు. ఒకవైపు స్వాతంత్ర్యం రావడం, మరోవైపు భాష ఆధారంగా తెలుగు రాష్ట్రం ఏర్పడటంతో చాలా విలువైన కార్యక్రమాలు అక్కడ సాగాయి. 1964 ఏప్రిల్ 19న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. ఆ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. అక్కడ క్రమం తప్పకుండా సాహిత్య, సాంస్కృతిక సమావేశాలు జరిగేవి. ప్రముఖ పాత్రికేయులు బి.ఎస్.ఆర్.కృష్ణ ద్వారా అమరజీవి స్మారక కేంద్రం పరిస్థితి తెలుసుకున్న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో చలించి, 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఒకవైపు ధరలు పెరగడం, మరోవైపు పెద్ద భవనం కావాలనే ఆలోచన రావడంతో ఆ 20 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా మారింది. 2000 అక్టోబర్ 2న భవన పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. దాచి ఉంచిన సొమ్ము సరిపోకపోయినా ఎల్ అండ్ టీ రామకృష్ణ తోడ్పాటుతో మూడంతస్తుల భవనం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ అప్పటి గవర్నర్ డా. సి.రంగరాజన్ పునర్నిర్మాణమైన భవనాన్ని 2001 నవంబర్ 18న ప్రారంభించారు. క్రింది అంతస్తులో పొట్టి శ్రీరాములు కన్నుమూసిన చోట నెలకొని ఉన్న విగ్రహంతో పాటు ఎంతోమంది తెలుగు ప్రముఖుల ఫొటోలు అక్కడ ఉన్నాయి. మొదటి అంతస్తులో చక్కని సమావేశ మందిరంతో పాటు రెండో అంతస్తులో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. కొత్త జవసత్వాలు పుంజుకోవడంతో కార్యక్రమాలు అద్భుతంగా సాగాయి. 2015 తర్వాత మండలి బుద్ధప్రసాద్ చొరవతో ప్రక్షాళన మొదలై, ప్రభుత్వ యాజమాన్యంలో కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ యాజమాన్యంలో సాగే ఈ సంస్థకు ఏడేళ్ల క్రితం అంటే 201820 మధ్య రెండు విడతలుగా ప్రభుత్వ నిధులు వచ్చి ఆగిపోయాయి. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసిన ఆ స్థలం... చెన్నైలో పర్యటించే ప్రతి తెలుగు ప్రముఖుడు వెళ్లి దర్శించుకుని వచ్చేలా ఉండాలి. గత సంవత్సరం ఈ భవనానికి 'త్యాగ భవనం' అని నామకరణం చేస్తున్నట్టు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు ఒకసారి వెళ్లి వచ్చి, పెద్ద ఎత్తున కార్యక్రమాలు రూపొందేలా చూడాలి. ఇది మద్రాసులోనే కీలకమైన పర్యాటక స్థలంగా మారాలి. అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యార్థినీ విద్యార్థులు పొట్టి శ్రీరాములు గురించి పూర్తిగా తెలుసుకునే రీతిలో పాఠ్యాంశాలు మార్పు చేయాలి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పక్షాన పొట్టి శ్రీరాములు త్యాగపూరిత జీవితం స్ఫూర్తిమంతమైన సినిమాగా రూపొందాలి. తర్వాత అది ఇతర దక్షిణాది భాషలతో పాటు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లోకి అనువాదం కావాలి. ఈ సినిమా ద్వారా సామాన్య ప్రజలు పొట్టి శ్రీరాములు త్యాగమయమైన జీవితాన్ని తెలుసుకోవాలి. ప్రస్తుతం 15,000 గ్రంథాలతో ఉన్న లైబ్రరీ మరింత ప్రవర్ధమానమవ్వాలన్నా, నిత్యం పర్యాటకులు చూడటానికి అనువుగా మారాలన్నా, ఇంకా ఆ మందిరంలో కార్యక్రమాలు చురుకుగా జరగాలన్నా నిర్వహణకు పూర్తిస్థాయి ఉద్యోగి అవసరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాలి.

ఎల్‌నినోతో అడవులకూ ముప్పే!



వాతావరణంలో మార్పులను అడవులు అడ్డుకుంటాయి. మరి, అరణ్యాల్లోనే తీవ్రమైన మార్పులు సంభవిస్తే పరిస్థితేంటి? ఇప్పుడు ఎల్‌నినోతో వనాలకు అలాంటి ముప్పే ఎదురవుతోంది. ఇప్పటికే వేడెక్కుతున్న భూమిపై, ఎల్‌నినోతో ఉష్ణోగ్రతలు మరింతగా పెరుగుతాయి. ఫలితంగా అడవుల వంటి కీలక పర్యావరణ వ్యవస్థల మనుగడకు ఎనలేని సవాళ్లు ఎదురవుతున్నాయి. ఎల్‌నినో కాలంలో పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కుతాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతాల్లో మార్పులు సంభవిస్తాయి. దీనికి వ్యతిరేకమైన శీతల దశను లా నినా అంటారు. ఈ రెండు ప్రక్రియలు ప్రపంచ వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. కొన్ని ప్రాంతాల్లో కరవులు, అటవీ అగ్నిప్రమాదాలు పెరిగితే, మరికొన్ని ప్రాంతాల్లో అస్థిరమైన వర్షపాతం, తీవ్రమైన వరదలు సంభవించవచ్చు. సాధారణంగా అడవులు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, తమలో నిల్వ చేసుకునే సహజ వనరులుగా పనిచేస్తాయి. కొన్ని దశాబ్దాలుగా ఉష్ణోగ్రతలు పెరగడం, నీటి లభ్యత తగ్గడం, కరవులు తీవ్రతరం కావడంతో వనాల సామర్థ్యం క్రమంగా క్షీణిస్తోంది. అడవులు నాశనమైనప్పుడు లేదా తీవ్రంగా దెబ్బతిన్నప్పుడు, అంతవరకు నిల్వ చేసిన కర్బన ఉద్గారాలను తిరిగి వాతావరణంలోకి ఒక్కసారిగా విడుదల చేసే అవకాశముంది. ఫలితంగా ఉద్గారాలను పట్టి ఉంచే అడవులే వాటి విడుదలకు కారణమయ్యే ప్రమాదం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు నీరు ఆవిరవ్వడం వేగవంతమై-గాలి, నేలల్లోని తేమ గణనీయంగా తగ్గుతుంది. మొక్కలు నీటిని అధికంగా కోల్పోయి త్వరగా ఎండిపోతాయి. నీటి ఒత్తిడిని తట్టుకోవడానికి మొక్కలు తమ పత్రరంధ్రాలను మూసివేస్తాయి. దీనివల్ల కిరణజన్య సంయోగక్రియ, వాయువుల మార్పిడి తగ్గి, మొక్కల పెరుగుదల మందగిస్తుంది. నీటి కొరతతో అడవులు పొడి బారడం వల్ల అగ్నిప్రమాదాల ముప్పు అనేక రెట్లు పెరుగుతుంది. ప్రపంచ వనరుల సంస్థ అధ్యయనం, 'నేచర్' పత్రికలో ప్రచురితమైన పరిశోధనలు ప్రస్తుత 'సూపర్ ఎల్‌నినో' పరిస్థితుల్లో అటవీ అగ్నిప్రమాదాల తీవ్రత పెరిగే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు, నేలలో తేమ తగ్గడం, పొడి గాలుల ప్రభావం వంటివన్నీ కలిసి అరణ్యాలు సులభంగా అగ్నికి గురయ్యే పరిస్థితులను సృష్టిస్తాయి. అటవీ సంపదకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. ఈ అగ్నిప్రమాదాలతో జీవవైవిధ్యం, అటవీ ఆరోగ్యానికి కలిగే నష్టం నుంచి కోలుకోవడానికి దశాబ్దాలు పట్టవచ్చు.

ప్రాంతాలవారీగా ప్రమాదాలు

గతంలో 2015-16, 2022-23 సంవత్సరాల్లో సంభవించిన ఎల్‌నినో చక్రాలు అనేక ప్రాంతాల్లో తీవ్రమైన అటవీ అగ్నిప్రమాదాలకు దారితీశాయి. వాటి ప్రభావాలు ఆయా సంవత్సరాలకే పరిమితం కాలేదు. ప్రస్తుత సూపర్ ఎల్‌నినో ప్రభావాలు కూడా దీర్ఘకాలం కొనసాగవచ్చని అంచనా. అమెజాన్ ప్రాంతంలో వినాశకరమైన కార్చిచ్చుల కారణంగా లక్షల హెక్టార్లలోని ఉష్ణమండల ప్రాథమిక అడవులు నాశనమయ్యాయి. ముఖ్యంగా బ్రెజిల్‌లోని అమెజాన్ అడవులు మరోసారి తీవ్రమైన అగ్నిప్రమాదాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 2027 మధ్యకాలం నుంచి ఈ ప్రభావాలు మరింత స్పష్టమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కెనడా కూడా గత ఎల్‌నినో ప్రభావంతో అత్యంత తీవ్రమైన అటవీ అగ్నిప్రమాదాలను చవిచూసింది. ఈ విపత్తుల ప్రభావాన్ని భూ మండలమంతా ఎదుర్కోవాల్సిందే. అటవీ అగ్నిప్రమాదాల తీవ్రతకు వాతావరణ పరిస్థితులే కాకుండా, మానవ కార్యకలాపాలు కూడా కారణమవుతున్నాయి. వాతావరణంలోకి ఉద్గారాల విడుదల తీవ్రంగా జరుగుతోంది. అడవుల నరికివేత, వ్యవసాయ కార్యకలాపాల విస్తరణ, గనులు, అటవీ క్షీణత వంటివి వనాలు సులభంగా ఆహుతయ్యే పరిస్థితులను పెంచుతాయి. ఆగ్నేయాసియాను ఎల్‌నినో ప్రభావాల దృష్ట్యా మధ్యస్థాయి నుంచి అధిక ప్రమాదం ఉన్న ప్రాంతంగా పరిగణిస్తున్నారు. అక్కడి అడవులు వేగంగా ఎండిపోయి, తీవ్రమైన అగ్నిప్రమాదాలకు గురయ్యే ముప్పుంది. ఈ ప్రాంతంలో కరవులు, అటవీ అగ్నిప్రమాదాల తీవ్రత హిందూ మహాసముద్ర ద్విధ్రువ స్థితిపై కూడా ఆధారపడి ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ ఎల్‌నినో ప్రభావాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. భారతదేశ వనాల్లో అధికభాగం ఉష్ణమండల ఆకురాల్చే అడవుల వర్గానికి చెందినవే. అందువల్ల ఉష్ణోగ్రతలు పెరగడం, కరవు ఎక్కువకాలం కొనసాగడం వంటి పరిస్థితులు అటవీ అగ్ని ప్రమాదాలను పెంచవచ్చు. ముఖ్యంగా ఉత్తరభారత దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణ మార్పులతోపాటు కరవు, మానవ ప్రేరేపిత అగ్నిప్రమాదాలపై కూడా నిరంతర పర్యవేక్షణ అవసరం.

తీవ్రతను తగ్గించాలంటే...

వాతావరణ మార్పుల తీవ్రతను తగ్గించడానికి, అటవీ అగ్నిప్రమాదాల ముప్పును పరిమితం చేయడానికి కర్బన ఉద్గారాలను తగ్గించడం, అడవుల నరికివేతను అరికట్టడం అత్యంత ముఖ్యమైన దీర్ఘకాలిక చర్యలు. గత అనుభవాలను బట్టి స్థానిక ప్రభుత్వాలు, ఆదివాసీ సమాజాల భాగస్వామ్యంతో అటవీ భూములు, వనరులను సమర్థంగా పరిరక్షించడం అగ్నిప్రమాదాల నివారణకు తోడ్పడుతుంది. జాతీయ స్థాయిలో అటవీ అగ్నిప్రమాదాల నివారణ, ముందస్తు హెచ్చరికలు, సమర్థ నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలి. వాతావరణ విపత్తుల తీవ్రతకు అనుగుణంగా నిధుల కేటాయింపులను పెంచి, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన సిబ్బంది, పరికరాలు, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వాలు సమస్య తీవ్రతను సహేతుకంగా గ్రహించి వెంటనే తగిన విధానపరమైన కార్యాచరణ చర్యలను తీసుకోవాలి. అడవులు, వాటి పరిసర ప్రాంతాల్లో నివసించే సమాజాల జీవనోపాధి, భద్రత కూడా ఈ పరిణామాల వల్ల ప్రభావితమవుతాయి. అందుకని ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, స్థానిక సమాజాలు సమన్వయంతో పని చేయాలి. ముందస్తు ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, ప్రజా భాగస్వామ్యం ద్వారా ఎల్‌నినోతో సంభవించగల నష్టాలను తగ్గించవచ్చు. అడవులను పరిరక్షించడం అంటే కేవలం వృక్షసంపదను కాపాడటం మాత్రమే కాదు; జీవవైవిధ్యాన్ని, వాతావరణ సమతుల్యతను, మానవ సమాజాల భవిష్యత్తునూ రక్షించడమన్న సంగతిని గుర్తించాలి. పెరుగుతున్న వాతావరణ వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కోవడానికి సమన్వయంతో కూడిన కార్యాచరణ అత్యవసరం.

తెలంగాణాకు నీటి సంక్షోభం.. ప్రభుత్వానికి పరీక్ష!



తెలంగాణలో రాబోయే నీటి సంక్షోభం కేవలం ప్రకృతి వైపరీత్యం కాదు. అది ప్రభుత్వ పాలనా సామర్థ్యానికి, వ్యవసాయ విధానాలకు, ప్రజల జీవన భద్రతకు ఎదురయ్యే కీలక పరీక్ష. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, ఉష్ణోగ్రతలు పెరిగి, జలాశయాల్లో నీటి నిల్వలు క్షీణిస్తే సాగునీరు, తాగునీరు రెండింటికీ తీవ్రమైన ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు కొనసాగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

వ్యవసాయానికి ముప్పు..

తెలంగాణ వ్యవసాయం వర్షాలు, ప్రాజెక్టుల నీటి నిల్వలు, భూగర్భ జలాలపై ఆధారపడి ఉంది. వర్షాలు తగ్గితే చెరువులు నిండవు. జలాశయాల్లో నిల్వలు పడిపోతాయి. బోర్లు ఎండిపోతాయి. ఇప్పటికే నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. వరి వంటి అధిక నీటి వినియోగ పంటలను విచక్షణ లేకుండా సాగు చేస్తే అందుబాటులో ఉన్న నీరు వేగంగా ఖాళీ అవుతుంది. పంటలు ఎండిపోవడం, పెట్టుబడులు నష్టపోవడం, అప్పులు పెరగడం, వ్యవసాయ కూలీలకు ఉపాధి తగ్గడం వంటి పరిణామాలు గ్రామీణ జీవితాన్ని సంక్షోభంలోకి నెట్టవచ్చు.

తాగునీటి సమస్య మరింత తీవ్రమైతే..!

సాగునీటి కొరతతో పోలిస్తే తాగునీటి సమస్య ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తుంది. పట్టణాల్లో జలాశయాలు, నదుల నుంచి నీటి సరఫరా తగ్గితే ప్రత్యామ్నాయ వనరులపై ఒత్తిడి పెరుగుతుంది. గ్రామాల్లో బోర్లు, చేతిపంపులు పనిచేయకపోవచ్చు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. వేసవిలో నీటి కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే మహిళలు, వృద్ధులు, పిల్లలపై అదనపు భారం పడుతుంది. నీటి నాణ్యత తగ్గితే ఆరోగ్య సమస్యలు కూడా పెరిగే ప్రమాదం ఉంటుంది. అందువల్ల తాగునీటికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి.

మూడు నెలల ముందస్తు కార్యాచరణ...

ప్రభుత్వం సంక్షోభం వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే సిద్ధపడాలి. రాబోయే మూడు నెలలను కీలకమైన సన్నద్ధత కాలంగా పరిగణించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఉన్నతస్థాయి నీటి భద్రతా సమీక్ష నిర్వహించాలి. ప్రతి జలాశయంలో ప్రస్తుతం ఎంత నీరు ఉందో తెలుసుకోవాలి. వచ్చే వేసవికి ఎంత నీరు అవసరమో లెక్కించాలి. జిల్లాలవారీగా నీటి లభ్యతపై నివేదికలు సిద్ధం చేయాలి. ప్రతి జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన నీటి సంక్షోభ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయాలి. సాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు సమన్వయంతో పనిచేయాలి. నీటి సరఫరా వ్యవస్థలో లీకేజీలను గుర్తించాలి. పనిచేయని బోర్లకు మరమ్మతులు చేయాలి. అవసరమైన చోట అదనపు నీటి నిల్వ ట్యాంకులు ఏర్పాటు చేయాలి. నీటి సరఫరాకు అవసరమైన ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేయాలి. ప్రజలకు నీటి సరఫరా సమయాలను ప్రకటించాలి. నీటి కొరత ఉన్న గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించాలి. నీటి సరఫరా అధికారులకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలి. వారానికొకసారి పరిస్థితిని సమీక్షించాలి. సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలి. ఈ విధంగా ముందస్తు ప్రణాళిక రూపొందిస్తే వేసవిలో ప్రజలకు నీటి భరోసా కల్పించవచ్చు.

ఆరు నెలల ప్రణాళిక...

వచ్చే ఆరు నెలల కాలానికి ప్రభుత్వం నీటి వినియోగానికి ప్రాధాన్యత క్రమాన్ని ప్రకటించాలి. మొదట తాగునీరు, తరువాత పశువుల అవసరాలు, ఆపై అందుబాటులో ఉన్న నీటిని వ్యవసాయానికి కేటాయించాలి. అయితే రైతులకు అన్యాయం జరగకుండా ఆయకట్టు ప్రాంతాలకు పారదర్శకమైన నీటి పంపిణీ ప్రణాళిక ఉండాలి. నీటి లభ్యత ఆధారంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించాలి. రైతులకు ముందుగానే ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి. తక్కువ నీటితో పండే పంటలకు విత్తనాలు అందించాలి. అధిక నీటి వినియోగ పంటల సాగుపై వ్యవసాయ నిపుణుల సూచనలు తీసుకోవాలి. సాగునీటి విడుదలలో రైతులకు ముందుగానే సమాచారం ఇవ్వాలి.

వేసవి సంక్షోభాన్ని ఎదుర్కోవడమెలా?

గ్రామాల్లో నీటి వనరుల పరిస్థితిని నిరంతరం పరిశీలించాలి. మహిళలు, వృద్ధులు, పిల్లలకు నీటి కోసం అదనపు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి. పట్టణాల్లో నీటి సరఫరా వ్యవస్థపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయం కల్పించాలి. నీటి సరఫరాపై వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమస్యలను పరిశీలించాలి. నీటి పంపిణీలో రాజకీయ వివక్షకు తావివ్వకూడదు. పారదర్శకత, సమన్వయం, బాధ్యతాయుతమైన పాలనతో వేసవి సంక్షోభాన్ని ఎదుర్కోవాలి.


నీటి వనరుల ఆక్రమణలు తొలగించాలి!

తెలంగాణలో ప్రతి వర్షపు చుక్కను నిల్వ చేసుకునే విధంగా చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలి. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణను విస్తరించాలి. పట్టణాల్లో వర్షపు నీటి సేకరణను ప్రోత్సహించాలి. నీటి వనరుల ఆక్రమణలను తొలగించాలి. వ్యవసాయంలో సూక్ష్మసేద్యం, నీటి పొదుపు పద్ధతులను విస్తరించాలి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం తప్పనిసరిగా వస్తుందని భావించకుండా వాతావరణ శాఖ సూచనలను సమీక్షించాలి. పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను మార్చుకోవాలి.

ఇది ముందస్తు పాలనా పరీక్ష!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇది ముందస్తు పాలనా పరీక్ష. ప్రజలకు నీరు అందకపోతే ప్రభుత్వంపై అసంతృప్తి తీవ్రమవుతుంది. కాబట్టి సంక్షోభాన్ని రాజకీయంగా ఎదుర్కోవడం కంటే పరిపాలనాపరంగా నివారించడం ముఖ్యం. ఇప్పుడే కార్యాచరణ ప్రారంభిస్తే వేసవిలో ప్రజలకు భరోసా ఇవ్వవచ్చు. ఆలస్యమైతే నీటి కొరత ప్రభుత్వానికి తీవ్రమైన రాజకీయ సవాలుగా మారే ప్రమాదం ఉంది. నీటి భద్రతపై తీసుకునే నిర్ణయాలే రేవంత్ రెడ్డి ప్రభుత్వ బాధ్యతాయుత పాలనకు నిదర్శనం.

కవులకు ఉపయోగపడని కాళోజీ కళాక్షేత్రం



వరంగల్ కవులు, కళాకారులు ఆశలకు అనుగుణంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2014 సెప్టెంబర్ 9న ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు శత జయంతి సందర్భంగా వరంగల్‌లో కాళోజీ కళాక్షేత్రానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వరకు కూడా హైదరాబాద్ రాజధాని తర్వాత సాహిత్య, సాంస్కృతిక, నాటక రంగాల్లో గొప్పగా వెలుగులీనుతున్న వరంగల్‌లో ఆయా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎలాంటి సరైన వేదిక లేదు. దీనివల్ల ఇక్కడి కవులు, కళాకారులు తీవ్ర నిరాశా, నిస్పృహలకు లోనవుతున్న సందర్భంలో వారి ఆశలకు కేసీఆర్ ప్రాణం పోశారు. కాళోజీ కళాక్షేత్రం బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ప్రతిష్టాత్మకమైన సాంస్కృతిక కేంద్రం. 4.25 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.85 నుంచి 95 కోట్ల వ్యయంతో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పర్యవేక్షణలో 4 అంతస్తుల భవనంగా అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ క్షేత్రం రూపొందింది. కాళోజీ జీవిత చరిత్ర, ఛాయాచిత్రాలు, రచనలు, అవార్డులను ప్రదర్శించే ప్రత్యేక ఎయిర్ కండిషన్డ్ ఆర్ట్ గ్యాలరీతో పాటు తెలంగాణ సాహిత్యం, సంస్కృతికి సంబంధించిన ప్రత్యేక పుస్తకాలతో కూడిన లైబ్రరీ అందుబాటులో ఉండేవిధంగా దీనికి ప్రణాళిక జరిగింది. ప్రధాన ఆడిటోరియం 1,127 సీటింగ్ కెపాసిటీతో అత్యాధునిక సౌండ్ సిస్టమ్, లైటింగ్, విజువల్ సిస్టమ్‌లతో నిర్మితమైంది. ప్రాంగణం ముందుభాగంలో కాళోజీ నారాయణరావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2024 నవంబర్ 19న అధికారికంగా ఈ కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ కళాక్షేత్రం సాంస్కృతిక ప్రదర్శనలు, నాటకాలు, సంగీత కచేరీలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాలకు వేదికగా మాత్రమే ఉపయోగపడుతున్నది. ప్రధాన ఆడిటోరియంలో సీట్ల కెపాసిటీ వెయ్యికి పైగా ఉండడంతో కవులకు సంబంధించిన సాహిత్య సభలు, చర్చలు, పుస్తకావిష్కరణలకు మాత్రం ఇది ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా అనేక వ్యయప్రయాసలకు వోర్చి అధిక మొత్తంలో భరించాల్సి వస్తున్నది. నిర్మాణ దశలో బీఆర్ఎస్ ప్రభుత్వం కవుల సమావేశాలు, సదస్సుల నిమిత్తం 200 సీట్ల కెపాసిటీతో మినీ కాన్ఫరెన్స్ హాళ్లు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చింది. కానీ కళాక్షేత్రం ప్రారంభమైన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు పక్కకు పెట్టి వాటిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ఇప్పటికీ కూడా కాళోజీ క్షేత్రం కవులకు 'కల'లాగే మిగిలిగిపోయింది. హైదరాబాద్ రవీంద్రభారతిలోని పైఅంతస్తులో ఉన్న మినీ హాల్ మాదిరిగా కాళోజీ కళాక్షేత్రంలో కూడా మినీహాల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని వరంగల్ కవులు, కళాకారులు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగి ఎన్నో వినతిపత్రాలు అందజేశారు. అయినా వారంతా నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని రాబోయే కాళోజీ జయంతి సందర్భంగానైనా ఓరుగల్లు కవులు, కళాకారుల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం కళాక్షేత్రాన్ని వాణిజ్యపరమైన దృష్టితో చూడవద్దని ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. అంతేకాకుండా నామమాత్రం రుసుంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా రెండు మినీహాళ్లను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి ; బోగే ఉపేందర్



రెబ్బెన, :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ విమర్శించారు. శనివారం రెబ్బెన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు రమేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉపేందర్ మాట్లాడారు. 1920లో ఏర్పాటైన ఏఐటీయూసీ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడిన తొలి కార్మిక సంఘమని గుర్తుచేశారు. పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.10 వేలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సత్యనారాయణ, కుమార్, సురేష్, రాజు, సుధాకర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రత్నం దేవాజి, ఉపాధ్యక్షుడు శంకర్, కార్మికులు లాలూ, సునీల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను విమర్శిస్తే కాంగ్రెస్‌కు మద్దతు తెలిపినట్లా

కవిత వ్యాఖ్యలపై స్పందించిన ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్‌బాబు



కాగజ్‌నగర్, అక్టోబర్ 31: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కాంగ్రెస్‌కు మద్దతు తెలిపినట్లు కాదని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్‌బాబు స్పష్టం చేశారు. శనివారం కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంద్రవెల్లి సభలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తనపై చేసిన ఆరోపణలను ఖండించారు. ప్రాణహిత ప్రాజెక్టు విషయంలో మొదటి బాధ్యుడు కేసీఆర్, రెండో బాధ్యుడు రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పదేళ్లపాటు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించని కేసీఆర్, కవిత ఇప్పుడు ప్రాజెక్టుపై మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌ను విమర్శిస్తే కవితకు ఎందుకు బాధ కలుగుతోందని ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని బట్టి కవిత కేసీఆర్ విడిచిన బాణంలా కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, చిప్పకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, కొండ్ర మనోహర్ గౌడ్, దెబ్బటి శ్రీనివాస్, అరుణ్ లోయా, కైతోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రులందరికీ శుభసాయంత్రం వార్తలు స్టార్ట్ చేయండి

వోల్టేజీ స్థిరత్వానికి రెబ్బెనలో కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు



రెబ్బెన, అక్టోబర్ 31: విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరిచి, వోల్టేజీ స్థిరత్వాన్ని పెంచే లక్ష్యంతో రెబ్బెన మండలంలో రెండు 11 కేవీ, 660 కేవీఆర్ లైన్ కెపాసిటర్ బ్యాంకులను విద్యుత్ శాఖ ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చింది. 33/11 కేవీ నంబాల సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ నారాయణపూర్ ఫీడర్‌పై ఒకటి, 33/11 కేవీ వంకులం సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ రాంపూర్ ఫీడర్‌పై మరొక కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేసి ఛార్జ్ చేశారు. ఈ ఏర్పాట్లతో పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు వోల్టేజీ స్థిరత్వం పెరుగుతుందని, విద్యుత్ సాంకేతిక నష్టాలు తగ్గి లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ ఉత్తమ్ జాడే, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఇమ్రాన్, లైన్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపుదలకు చర్యలు



జైపూర్,:జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో విబి-జిఆర్ఏఎం పథకంలో భాగంగా శనివారం నీటి సంరక్షణ,భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు,తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కమ్యూనిటీ సోక్ పిట్‌ల నిర్మాణాలకు సంబంధించి మార్కౌట్ ఇచ్చారు.ఈ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాల నిల్వలను పెంపొందించడంతో పాటు నీటి వనరుల సంరక్షణకు దోహదపడనుందని,రాబోవు కరువు సమయంలో నీటి ఎద్దడి లేకుండా జీవించేందుకు ప్రజలందరూ ఇంటి పరిసర ప్రాంతాలలో ఈ నిర్మాణాలని వెంటనే పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వనజా రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎన్.రాజమల్లయ్య,గ్రామ సర్పంచ్ కూన భాస్కర్,ఈసీ రాజమొగిలి,పంచాయతి కార్యదర్శి బి.ఉదయ్ కుమార్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐకే ఓసీపీ కార్మికులకు సీపీఆర్‌పై అవగాహన



జైపూర్,:జైపూర్ మండలం ఇందారం శ్రీరాంపూర్ ఏరియా ఐకే ఓసీపీ వి9 కంపెనీలో శనివారం కాంట్రాక్టు కార్మికులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి.రెడ్డి,ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.నాగన్న ఆదేశాల మేరకు అత్యవసర సమయాలలో ఎలా స్పందించాలని విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా రక్షణాధికారి లక్కాకుల మహేష్ కార్మికులకు సీపీఆర్ విధానం గురించి వివరించారు.గుండె ఆగిపోయినప్పుడు,శ్వాస సాధారణంగా లేని అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ఎలా ప్రాథమిక ప్రాణరక్షణ సహాయం అందించాలనే అంశాలను వివరించారు.అనంతరం సీపీఆర్ శిక్షణ నమూనా బొమ్మ ఉపయోగించి కార్మికులకు ప్రాక్టికల్‌గా ప్రదర్శన నిర్వహించారు.ఛాతీపై ఒత్తిడి చేసే విధానం,అత్యవసర సమయంలో అనుసరించాల్సిన ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలను ప్రత్యక్షంగా చూపిస్తూ అవగాహన కల్పించారు.కార్మికులు విధి నిర్వహణలో భద్రతా నియమాలు పాటించడంతో పాటు,అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా స్పందించే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఓసీ శంకర్,కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలే పిల్లలకు తొలి పాఠశాలలు



రెబ్బెన,: అంగన్వాడీ కేంద్రాలు మూడు నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు తొలి పాఠశాలలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి అన్నారు. శనివారం రెబ్బెన మండలం కొండపల్లి గ్రామంలో ఈసీసీఈ డే సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, పిల్లల్లో కేంద్రాలపై ఆసక్తి పెంపొందించేలా ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భీమారం మండల వార్డు సభ్యుల ఫోరం ఎన్నిక.

వాస్తవ గమ్యం భీమారం , అక్టోబర్ 31.భీమారం మండల వార్డు సభ్యుల ఫోరంను ఎన్నుకున్నారు. మండలంలోని 11 గ్రామపంచాయతీల వార్డు సభ్యులు కలిసి మండల ఫోరం అధ్యక్షులుగా ఆరేపల్లి గ్రామపంచాయతీ రెండవ వార్డు సభ్యుడు తాని రేవంత్ ను ఎన్నుకున్నారు. మండల ఫోరం ఉపాధ్యక్షురాలు గా ఐత అనూష, మండల ఫోరం ప్రధాన కార్యదర్శిగా సుంకరి ప్రకాష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 60 వార్డు సభ్యులు పాల్గొన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి – జాతీయ ఐక్యతా దినోత్సవం ప్రతిజ్ఞ

వాస్తవ గమ్యం: వేములవాడ

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ఉక్కుమనిషి, భారత తొలి ఉప ప్రధానమంత్రి, భారతరత్న ,ఆధునిక భారత ఐక్యతా నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ, జయంతి ని పురస్కరించుకొని నిర్వహించే 'జాతీయ ఐక్యతా దినోత్సవం' సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరుతూ ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి సేవించే, సరఫరా చేసే యువకులకు అర్ధరాత్రి సీపీ కౌన్సెలింగ్.

మంచిర్యాలలో ఆకస్మిక తనిఖీలు..

గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.





మంచిర్యాల జిల్లా అక్టోబర్ 31.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అర్ధరాత్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెర కాలనీ,వికాస్ నగర్ ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. గతంలో గంజాయి సేవించడం,సరఫరా చేయడం వంటి నేరాలకు పాల్పడి కేసులు నమోదైన యువకుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి, గంజాయి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ,సామాజిక దుష్పరిణామాలను వివరించారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా వాటి వినియోగానికి ప్రోత్సహించవద్దని సూచించారు.సీపీ మాట్లాడుతూ, గంజాయి సేవించడం వల్ల మొదట నష్టపోయేది వారేనని,వారి ఆరోగ్యంతో పాటు కుటుంబ గౌరవం, భవిష్యత్తు కూడా దెబ్బతింటాయని తెలిపారు.కొద్దిపాటి డబ్బు కోసం గంజాయిని సరఫరా చేస్తూ ఇతర యువత జీవితాలను నాశనం చేయడం సరికాదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి యువతకు సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి,వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొదటిసారి గంజాయి వినియోగానికి పాల్పడిన యువకుల్లో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరఫున కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు,అవసరమైన వారికి డీ-అడిక్షన్ సహాయం అందిస్తామని తెలిపారు.అయితే యువతను గంజాయి వ్యసనానికి ప్రోత్సహించే, సరఫరా చేసే వ్యక్తులపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.గంజాయి మత్తులో రోడ్లపై గొడవలు చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడతాయని, ముఖ్యంగా చిన్నారులపై ప్రతికూల ప్రభావం పడుతుందని సీపీ పేర్కొన్నారు. యువకులు తమ ప్రవర్తనను మార్చుకుని కుటుంబ సభ్యులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.యువతకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు పోలీస్ శాఖ సహకరిస్తుందని సీపీ తెలిపారు.ఉపాధి, నైపుణ్య శిక్షణ, డీ-అడిక్షన్ వంటి అవసరాల్లో తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.గంజాయి వినియోగం, సరఫరాపై నిరంతర నిఘా కొనసాగించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సీపీ ఆదేశించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గంజాయి సరఫరా మూలాలను గుర్తించి అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల పట్టణ ఎస్సైలు ఆది మధుసూదన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా భీమారం మండల

అధ్యక్షుడిగా ఆకుదారి శంకర్ నియామకం



భీమారం, అక్టోబర్ 31. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా భీమారం మండల అధ్యక్షుడిగా ఆకుదారి శంకర్ నియమితులయ్యారు. బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోపతి రాజయ్య ఆదేశాల మేరకు ఆయనను ఈ పదవిలో నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు ఆకుదారి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన శాయ శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

భీమారం మండల వార్డు సభ్యుల ఫోరం ఎన్నిక.



భీమారం , అక్టోబర్ 31.భీమారం మండల వార్డు సభ్యుల ఫోరంను ఎన్నుకున్నారు. మండలంలోని 11 గ్రామపంచాయతీల వార్డు సభ్యులు కలిసి మండల ఫోరం అధ్యక్షులుగా ఆరేపల్లి గ్రామపంచాయతీ రెండవ వార్డు సభ్యుడు తాని రేవంత్ ను ఎన్నుకున్నారు. మండల ఫోరం ఉపాధ్యక్షురాలు గా ఐత అనూష, మండల ఫోరం ప్రధాన కార్యదర్శిగా సుంకరి ప్రకాష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 60 వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు



భీమారం, అక్టోబర్ 31. భీమారం మండలం, కొత్తపల్లి గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండల ఉప సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షులు దుర్గం జనార్ధన్, కిసాన్ మోర్చా భీమారం మండల అధ్యక్షుడు ఆకుదారి శంకర్ పాల్గొన్నారు. జాతీయ సమైక్యత, ఐక్యతా భావం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

బాలల రక్షణ ప్రతి ఒక్కరిది బాధ్యత



బాలలపై లైంగిక నేరాల నిరోధాని పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి లక్ష్మణాచారివాస్తవ గమ్యం: సిరిసిల్లబాలల రక్షణ, బాలలపై లైంగిక నేరాలను నిరోధించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి లక్ష్మణాచారి తెలిపారు.సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి పి లక్ష్మణాచారి మాట్లాడుతూ... పిల్లలకు తమ హక్కుల గురించి, మంచి స్పర్శ--చెడు స్పర్శ గురించి, అపరిచితులు లేదా తెలిసిన వ్యక్తుల నుంచి ఎదురయ్యే ప్రమాదాల గురించి వయస్సుకు తగిన రీతిలో అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. పోక్సో చట్టంలోని నిబంధనలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలలు విద్యాబోధనకు మాత్రమే పరిమితం కాకుండా, పిల్లల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్య రేఖ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కవిత, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు పెంట శ్రీనివాస్, ఆదెపు వేణు, కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



రెబ్బెన, అక్టోబర్ 31: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను శనివారం రెబ్బెన మండల కేంద్రంలోఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్, ఆర్‌టీఏ సభ్యుడు లావుడ్యా రమేష్ పిలుపు మేరకు టౌన్ అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేసిన ధైర్యశాలి ఇందిరాగాంధీ అని కొనియాడారు. ప్రధానిగా ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్న సోమశేఖర్, మోడెం చిరంజీవి గౌడ్, దుర్గం దేవాజీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మెరా గోపాల్, సీనియర్ నాయకులు లెండుగురె గంటుమేర, ఇగురపు రవి, గొడిసేలా భార్గవ్ గౌడ్, దుర్గం అన్నాజీ, ముంజం రవీందర్, గొడిసెల వెంకటేశ్వర్లు గౌడ్, మోడెమ్ తిరుపతి గౌడ్, బొడ్డు శ్రీనివాస్, మోడెమ్ రాజా గౌడ్, తులసిరామ్, గొడిసెల విజయ్, లావుడ్యా శ్రీనివాస్, అజ్మెరా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో రేపు.ఎల్లుండి మళ్లీ కంటి పరీక్షలు

లైఫ్ లైన్ ఎక్స్‌ప్రెస్ వద్ద నవంబర్ 1, 2 తేదీల్లో శిబిరం



ఆసిఫాబాద్ అక్టోబర్ 31:కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ వద్ద వైద్య సేవలందిస్తున్న లైఫ్ లైన్ ఎక్స్‌ప్రెస్‌ను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దసరా పండుగ సమయంలో కంటి పరీక్షలు జరగడంతో చాలామంది రోగులు సేవలు పొందలేకపోయారని తెలిపారు. అందుకే నవంబర్ 1, 2 తేదీల్లో రెండు రోజుల పాటు మళ్లీ కంటి పరీక్షలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారన్నారు.కంటి పరీక్షలు అవసరమైనవారు, చూపు మందగించినవారు, శస్త్రచికిత్సలు అవసరమైనవారు ఈ శిబిరంలో వైద్యులను సంప్రదించి సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

మద్దికల్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం



భీమారం, అక్టోబర్ 31.భీమారం మండలం మద్దికల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పొతేం సమ్మయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దాదాపు 560 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఉక్కు మనిషిగా పేరు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సర్పంచ్ పొతేం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

పోలీస్ అమరవీరుల సంస్మరణఆసిఫాబాద్‌లో రక్తదాన శిబిరం

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహణ



ఆసిఫాబాద్ అక్టోబర్ 31:ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. చింతలమానేపల్లి ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో మండల ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల యువకులు, పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడుతూ అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ, అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో మరో ప్రాణాన్ని కాపాడినవారమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు దిలీప్, హరి, లక్ష్మణ్ గౌడ్, శేఖర్, శంకర్, శ్రీనివాస్, ప్రశాంత్, యువకులు ప్రవీణ్, దీపాంకర్ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ జయంతిఆసిఫాబాద్‌లో రన్ ఫర్ యూనిటీ

జెండా ఊపి ప్రారంభించిన డీఎస్పీ అశోక్



ఆసిఫాబాద్ అక్టోబర్ 31:ఆసిఫాబాద్ జిల్లా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిసందర్భంగా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ శనివారం రన్ ఫర్ యూనిటీ నిర్వహించింది.జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ నుంచి కేబీ చౌక్ మీదుగా జిల్లా పోలీస్ కార్యాలయం వరకు సాగిన ఈ పరుగును ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, దేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి పటేల్ భారతదేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచారన్నారు. సంస్థానాల విలీనంలో పోషించిన పాత్ర దేశాన్ని ఐక్యంగా నిలిపిందని తెలిపారు. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జాతీయ సమైక్యత, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యత, సమగ్రత, సోదరభావంపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ పట్టణ సీఐ రవి, డీసీఆర్‌బీ సీఐ సంపత్, ఆర్ఐ ఎన్. వామనమూర్తి, ఆర్ఎస్ఐ లవన్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

పోలీస్ సంస్మరణ దినం రక్తదాన శిబిరంలో 400 యూనిట్ల సేకరణ

ఎస్పీ నితికా పంత్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహణ



ఆసిఫాబాద్ అక్టోబర్ 31:ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ సంస్మరణ దినం సందర్భంగా కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్పీ నితికా పంత్ పాల్గొని రక్తదానం చేసిన యువత, పోలీస్ సిబ్బందిని అభినందించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 400 మంది రక్తదానం చేయగా, సేకరించిన 400 యూనిట్లను ఆసిఫాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి, ఆదిలాబాద్ రిమ్స్‌కు అందజేశారు.ఎస్పీ మాట్లాడుతూ, రక్తదానం గొప్ప మానవతా సేవ అని, ఒక్క యూనిట్ రక్తం మరొకరి ప్రాణం కాపాడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర చికిత్సలు, ప్రసవ సమయంలో సకాలంలో రక్తం అందించడం కీలకమని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. ఆరోగ్యవంతులు నిర్దిష్ట వ్యవధిలో స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు.పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటుందని చెప్పారు. రక్తదానంపై యువతలో అవగాహన పెంచాలని, ఆపదలో ఉన్నవారికి సాయం చేసే దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

యూరిన్ కిట్ల ద్వారా గంజాయి వ్యసనపరుల పట్టివేత

చందుర్తి సిఐ కట్ల రవీందర్



రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ చందుర్తి సర్కిల్ పరిధిలోని చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాల్లో గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చందుర్తి సి ఐ కట్ల రవీందర్ తెలిపారు. చందుర్తి సర్కిల్ కార్యాలయం శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి ఐ కట్ల రవీందర్ మాట్లాడుతూ...ఇదే క్రమంలో నిన్న నిర్వహించిన తనిఖీలలో ముగ్గురు వ్యసనపరులను పట్టుకొని శనినివారం వారిని కోర్టులో హాజరుపర్చినట్లు వెల్లడించారు.గంజాయి అక్రమ దందాకు స్వస్తి చెప్పేందుకు ఒకవైపు విస్తృత తనిఖీలు చేపడుతూనే, మరోవైపు గంజాయి వినియోగదారులను సాంకేతికంగా పట్టుకోవడానికి నూతనంగా అందుబాటులోకి వచ్చిన "యూరిన్ టెస్ట్ ఇ-జడ్ స్ప్లిట్ కీ డ్రగ్ స్క్రీన్ కిట్లను" సమర్థవంతంగా వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా నిన్న సనుగుల గ్రామ శివారులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా సనుగుల గ్రామానికి చెందిన ఒక్క వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. సనుగుల గ్రామ జమ్మి గద్దె వద్ద కూడా పోలీస్ వారికి మరో ఇద్దరు మారుపాక గ్రామానికి చెందిన వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ముగ్గురి కి యూరిన్ టెస్ట్ ఇ-జడ్ స్ప్లిట్ కీ డ్రగ్ స్క్రీన్ కిట్ల ద్వారా పరీక్ష చేయగా, వారి మూత్ర నమూనాలలో గంజాయిలోని ప్రధాన రసాయన పదార్థమైన టిహెచ్ సి ఆనవాళ్లు ఉన్నట్లు 'పాజిటివ్' అని తేలింది. దీని ద్వారా వారు గంజాయి సేవించినట్లు తక్షణమే ప్రాథమికంగా నిర్ధారించి, అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు తరలించడం జరుగుతోంది.

ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన చందుర్తి

ఎస్ఐ జిల్లెల్ల రమేష్ రమేష్, స్టేషన్ సిబ్బందిని సిఐ కట్ల రవీందర్ అభినందించారు.సర్కిల్ పరిధిలో కోనరావుపేట, రుద్రంగి మండలాల నుండి ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

తిప్పేపల్లి పంచాయతీలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన



ఓబుల దేవర చెరువు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఓడిచెరువు మండలంలోని తిప్పేపల్లి పంచాయతీలోనీ ఎస్సీ కాలనీ ,తిప్పేపల్లి, తిప్పేపల్లితండా, ఉంట్లవారి పల్లి, జేరికుంటపల్లి గ్రామాల్లో టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి సిరియాల ప్రసాద్, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మండల టీడీపీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తిప్పేపల్లి పంచాయతీలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ టీడీపీ అభ్యర్థులకు మద్దతు కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తిప్పేపల్లి పంచాయతీ అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు.గ్రామాల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్త శుద్ధి తో పనిచేస్తోందని పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో ఎన్నికైన సర్పంచ్ లకు కనీసం చిల్లిగవ్వ కూడా అభివృద్ధికి ఇవ్వలేదని గుర్తు చేశారు.వీధిలైట్లు , త్రాగునీరు కలించలేని దుస్థితిలో వైసీపీ పాలన సాగిందని ,వీటిని ప్రజలు ఎన్నటికి మర్చిపోలేరని అన్నారు. ఈనెల 5 న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడి చెరువు మండల టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిరియాల ప్రసాద్, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రజలు తమ మద్దతు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు , స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై కే శ్రీనివాస్



పామర్రు, : పామర్రు ఎస్ఐ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని రాపర్ల గ్రామంలో ప్రజలకు, యువతకు వివిధ సామాజిక చట్టాలు, ఎన్నికల నిబంధనలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే శ్రీనివాస్ మాట్లాడుతూ,చిన్న పిల్లల రక్షణ కోసం ఉద్దేశించిన పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో యువత గంజాయి వంటి వ్యసనాల బారిన పడకుండా చూడాలని, గంజాయి రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని కోరారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు ఉంటాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ సైబర్ మోసాల బారిన పడి డబ్బులు నష్టపోతే ఏమాత్రం జాప్యం చేయకుండా తక్షణమే 1930 నంబర్‌కు, అలాగే మహిళలు, వృద్ధులకు ఎలాంటి అత్యవసర రక్షణ లేదా వైద్య సహాయం కావాలన్నా తక్షణమే (డయల్ 112) నంబర్‌కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అత్యంత కఠినంగా అమల్లో ఉందన్నారు. గ్రామాల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, మద్యం లేదా నగదు పంపిణీ వంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠినమైన లీగల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, మహిళా సంరక్షణ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ అప్రమత్తమైన ఎక్సైజ్ పోలీసులు

నాగవరప్పాడు శివార్లలో ముమ్మర వాహన తనిఖీలు

అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా



గుడివాడ, :స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో గుడివాడ పట్టణంలోని నాగవరప్పాడు శివార్లలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. గుడివాడలో ఎన్నికలు లేకపోవడంతో పక్క నియోజకవర్గాల నుంచి అక్రమంగా మద్యం తరలించే అవకాశాలు ఉన్నాయన్న అంచనాతో ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎక్సైజ్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో సిబ్బంది నాగవరప్పాడు శివార్లలో ప్రధాన రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వాహనాలు, వాటిలో తరలిస్తున్న వస్తువుల వివరాలను పరిశీలించారు. ఎన్నికల సమయంలో మద్యం అక్రమ రవాణా, అనధికార విక్రయాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలించినా, అక్రమంగా నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణా విశ్వవిద్యాలయ

పురుషుల కృష్ణా హాకీ జట్టు ఎంపిక



విజయవాడ రూరల్, నున్న :నున్న విజయా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో కృష్ణా విశ్వవిద్యాలయ పురుషుల హాకీ జట్టు ఎంపికలు శనివారం నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికలకు కృష్ణా వర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ, ఆటతీరు ఆధారంగా క్రీడాకారులను కృష్ణా విశ్వవిద్యాలయ పురుషుల హాకీ జట్టును కృష్ణ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి నల్లూరి శ్రీనివాసరావు, యూనివర్సిటీ పరిశీలకులుగా ఎస్ఆర్కే పరమ హంస, ఆర్ రాజశేకర్ సెలక్షన్ కమిటీ మెంబర్స్ గా వ్యవహరించి జట్టును ఎంపిక చేశారు.

ఎంపికైన క్రీడాకారుల వివరాలు

ఏ మణికంఠ సాయి
పీ చరణ్ రాజ్
నూతన్ బాబు
టీ యేసురాజు (పీబీ సిద్ధార్థ కళాశాల విజయవాడ),
బి అవినాష్
కే మహేష్ కుమార్
సీహెచ్ శామ్యూల్
ఎల్ చరణ్ (ఆంధ్రా లోయోలా కాలేజీ, విజయవాడ)
కే వెంకటేశ్వర్లు
జీ సంతోష్ కుమార్
జీ భార్గవ్
పీ శ్యాం కుమార్ (విజయ వ్యాయామ విద్యా కళాశాల, నున్న),
ఏం పవన్ కుమార్, (నలంద డిగ్రీ కళాశాల) పీ ఉమా మహేశ్వర రావు
(మోడరన్ అకాడమీ , విజయవాడ)

ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 28 నుండి డిసెంబర్ 4 వరకు చెన్నైలోని ఎస్ఆర్ఏం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల హాకీ టోర్నమెంట్‌లో కృష్ణా విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డి రత్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉదయ్ కుమార్ అభినందించారు. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ ఎన్ సత్యనారాయణ రెడ్డి క్రీడాకారులు సౌత్ జోన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల తనిఖీ

విధుల నిర్వహణపై దిశానిర్దేశం



కృష్ణా జిల్లా, అక్టోబర్ 31, :రెండో సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు2026లో భాగంగా రేపు (నవంబర్ 1) జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీ డీకే బాలాజీ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మచిలీపట్నంలోని నోబుల్ కళాశాల, పెడనలోని సెయింట్ విన్సెంట్ పల్లోట్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉయ్యూరులోని సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. పంపిణీ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లు, సిబ్బందికి అందిస్తున్న ఎన్నికల సామగ్రి, ఇతర సదుపాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు , ఇతర పోలింగ్ అధికారులుతో కలెక్టర్ మాట్లాడి, ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్ ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్‌బుక్‌లో పొందుపరిచిన ప్రతి నిబంధనను అక్షరాలా, స్ఫూర్తితో సహా తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. శిక్షణా కార్యక్రమాల్లో అందించిన సూచనలను మరోసారి గుర్తుచేసుకుంటూ, హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి దశను జాగ్రత్తగా పూర్తి చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందించే ఎన్నికల సామగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం ఒక్కొక్కటిగా సరిచూసుకొని స్వీకరించాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామగ్రి వివరాలు, సీరియల్ నంబర్లను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అనంతరం కూడా సామగ్రిని మరోసారి సరిచూసుకొని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి రాగద్వేషాలకు, పక్షపాత ధోరణులకు తావులేకుండా పూర్తిస్థాయి నిష్పక్షపాతంతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించే బాధ్యత ప్రతి పోలింగ్ అధికారిపై ఉందని తెలిపారు.

పోలింగ్ సిబ్బందికి 'కృష్ణ కానుక' కిట్

ఎన్నికల విధుల నిర్వహణకు హాజరవుతున్న ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం తరఫున ప్రతి ఒక్కరికీ 'కృష్ణ కానుక' పేరుతో ప్రత్యేక బహుమతి కిట్ అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కిట్‌లో టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, టూత్‌పేస్ట్, బాత్ సోప్, బ్రిటానియా కేక్, మస్కిటో రిపెల్లెంట్ స్టిక్స్, శానిటరీ న్యాప్‌కిన్స్ తదితర నిత్యావసర వస్తువులను అందిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యే సిబ్బందికి అవసరమైన కనీస వ్యక్తిగత వినియోగ వస్తువులు అందుబాటులో ఉండేలా ఈ ప్రత్యేక కిట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధులను అంకితభావంతో నిర్వహిస్తూ, ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోడల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉయ్యూరుమున్సిపల్ పోలింగ్ సమరానికి సర్వం సిద్ధం

జిల్లా ఎన్నికల అబ్జర్వర్ వి. అభిషేక్

ఏజీ అండ్ ఎస్జీ కళాశాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్ వి. అభిషేక్ (ఐఏఎస్)

పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఐఏఎస్ అధికారి

సిబ్బంది సందేహాల నివృత్తి అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఆదేశం

రిటర్నింగ్ అధికారి టి. స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగిన ఎన్నికల సామగ్రి పంపిణీ



ఉయ్యూరు,అక్టోబర్ 31, : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ గడువు అత్యంత సమీపానికి చేరిన తరుణంలో, ఉయ్యూరు పట్టణ పరిధిలోని స్థానిక ఏజీ అండ్ ఎస్జీ (ఏజీ & ఎస్ జీ) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ (పంపిణీ) కేంద్రం శనివారం భారీ పొలిటికల్, అడ్మినిస్ట్రేటివ్ హడావిడితో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సి) ద్వారా నియమితులైన జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్రీ వి. అభిషేక్ (ఐఏఎస్) ఈ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను మరియు భద్రతా ఏర్పాట్లను అత్యంత నిశితంగా పరిశీలించారు.

సిబ్బందితో ముఖాముఖి నిబంధనలపై దిశానిర్దేశం

ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు (పి ఓ) సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవో), మరియు ఇతర పోలింగ్ సిబ్బందితో ఐఏఎస్ అధికారి వి. అభిషేక్ నేరుగా ముఖాముఖి మాట్లాడారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానాలపై సిబ్బందికి ఏవైనా సాంకేతిక సందేహాలు ఉంటే ముందస్తుగానే ఇక్కడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, వివాదాలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మరియు సజావుగా ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

సామగ్రి కొరత లేకుండా పక్కా పంపిణీ

ప్రతి పోలింగ్ కేంద్రానికి కేటాయించిన బ్యాలెట్ పత్రాలు, ఇండెలెబుల్ ఇంక్, సీలింగ్ వాక్స్ తో కూడిన అధికారిక ఎన్నికల మెటీరియల్‌ను సిబ్బందికి సక్రమంగా, వరుస సంఖ్యల ప్రకారం అందజేయాలని డిస్ట్రిబ్యూషన్ నోడల్ అధికారులను అబ్జర్వర్ ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి ఏవైనా అదనపు అత్యవసర సామగ్రి అవసరమైతే తక్షణమే అందుబాటులో ఉంచేలా ప్రత్యామ్నాయ కౌంటర్లను సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్న తీరుతెన్నులపై, ఉన్నతాధికారుల సమన్వయంపై ఐఏఎస్ అధికారి వి. అభిషేక్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణ:

ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి టి. స్వర్ణలత, స్థానిక పట్టణ మున్సిపల్ కమిషనర్ మరియు మండల పరిపాలనా విభాగాల నోడల్ అధికారులు పాల్గొని, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని తరలించే రూట్ మ్యాప్ నివేదికలను అబ్జర్వర్‌కు సమర్పించారు.

ఇంటి ఫ్లోర్‌కు ఏ రంగు టైల్స్ వేస్తే మంచిది?

దుమ్ము త్వరగా కనిపించని బెస్ట్ కలర్స్ ఇవే!



టైల్స్ కొనుగోలు చేసేటప్పుడు వాటి రంగునే కాకుండా ఉపరితలాన్ని కూడా పరిగణించండి. బాగా మెరిసే టైల్స్‌పై పాదముద్రలు, దుమ్ము స్పష్టంగా కనిపిస్తాయి. అయితే మ్యాట్ ఫినిష్ ఉన్న వాటిపై అవి అంతగా కనిపించవు. తక్కువ జారే స్వభావం ఉండి, శుభ్రం చేయడానికి సులభంగా.. మీరు మీ ఇంటిని శుభ్రం చేసిన తర్వాత కూడా నేలపై దుమ్ము, మురికి త్వరగా కనిపిస్తుంటే, దానికి టైల్స్ రంగు ఒక కారణం. కొన్నిసార్లు, లేత లేదా చాలా ముదురు రంగు టైల్స్‌పై దుమ్ము స్పష్టంగా కనిపిస్తుంది. అందువల్ల, మీరు మీ ఇంటిని పునరుద్ధరిస్తున్నా లేదా పాత టైల్స్‌ను మార్చాలని ఆలోచిస్తున్నా, సరైన రంగును ఎంచుకోవడం చాలా ముఖ్యం. కొన్ని రంగులపై దుమ్ము, పాదముద్రలు అంత సులభంగా కనిపించవు. దీనివల్ల నేల చాలా కాలం పాటు శుభ్రంగా కనిపిస్తుంది. అలాగే తరచుగా శుభ్రం చేయవలసిన శ్రమ తగ్గుతుంది.

బూడిద రంగు చక్కగా కనిపిస్తుంది:

ఇంటి ఫ్లోరింగ్‌కు బూడిద రంగు టైల్స్ ఒక మంచి ఎంపిక. తెలుపు లేదా చాలా ముదురు రంగు టైల్స్‌తో పోలిస్తే, మధ్యస్థ బూడిద రంగు టైల్స్ తక్కువగా కనిపిస్తాయి. ముఖ్యంగా అవి తేలికపాటి దుమ్మును, పాదముద్రలు కనిపిస్తాయి. ఈ టైల్స్ మీ ఇంటికి ఆధునిక రూపాన్ని కూడా అందిస్తాయి. మీరు వాటిని లివింగ్ రూమ్‌లు, బెడ్‌రూమ్‌లు, హాలులలో ఉపయోగించవచ్చు. బూడిద రంగు టైల్స్ తెలుపు గోడలు, చెక్క ఫర్నిచర్‌తో కూడా చక్కగా సరిపోతాయి.

బేజ్, లేత గోధుమ రంగు:

మీరు మీ ఇంట్లో కాంతివంతమైన, విశాలమైన రూపాన్ని సృష్టించాలనుకుంటే, బేజ్ లేదా లేత గోధుమ రంగు టైల్స్‌ను ఎంచుకోండి. ఈ రంగులు సాధారణ దుమ్ము, ధూళిని అంతగా కనపడవు. ఎందుకంటే వాటి రంగు దుమ్ము రంగును చాలా దగ్గరగా పోలి ఉంటుంది. బయటి నుండి మురికి, దుమ్ము ఎక్కువగా చేరే అవకాశం ఉన్న ఇళ్లలో ఈ టైల్స్ ప్రత్యేకంగా ఉపయోగపడతాయి. వీటిని డ్రాయింగ్ రూమ్‌లు, బెడ్‌రూమ్‌లు, ఇంటిలోని ఇతర ప్రాంతాలలో ఉపయోగించవచ్చు.

డిజైన్లతో కూడిన టైల్స్ :

మీ నేలపై దుమ్ము, చిన్న మరకలు కనిపించకుండా తగ్గించాలనుకుంటే, ఒకే రంగు టైల్స్‌కు బదులుగా సూక్ష్మమైన డిజైన్‌లు లేదా నమూనాలు ఉన్న టైల్స్‌ను ఎంచుకోండి. లేత, ముదురు రంగుల మిశ్రమం వల్ల దుమ్ము తక్కువగా కనిపిస్తుంది. మార్బుల్ నమూనా లేదా సూక్ష్మమైన గ్రేనీ డిజైన్ ఉన్న టైల్స్ కూడా మంచి ఎంపికలు. ఇవి నేలకు అందమైన రూపాన్ని ఇవ్వడంతో పాటు రోజువారీ చిన్న మరకలు కనిపించకుండా తగ్గిస్తాయి.

ఈ విషయాలను గుర్తుంచుకోండి:

టైల్స్ కొనుగోలు చేసేటప్పుడు వాటి రంగునే కాకుండా ఉపరితలాన్ని కూడా పరిగణించండి. బాగా మెరిసే టైల్స్‌పై పాదముద్రలు, దుమ్ము స్పష్టంగా కనిపిస్తాయి. అయితే మ్యాట్ ఫినిష్ ఉన్న వాటిపై అవి అంతగా కనిపించవు. తక్కువ జారే స్వభావం ఉండి, శుభ్రం చేయడానికి సులభంగా ఉండే ఫ్లోర్ టైల్స్‌ను ఎంచుకోండి. ఏ రంగు కూడా దుమ్మును పూర్తిగా దాచలేదని గుర్తుంచుకోండి. అందువల్ల, నేలను శుభ్రంగా ఉంచుకోవడం మరియు క్రమం తప్పకుండా వాక్యూమ్ చేయడం ముఖ్యం.

పీఎం కిసాన్ నిధులు వచ్చేశాయ్ అకౌంట్లోకి రూ.2 వేలు చెక్ చేస్కోండి



పీఎం కిసాన్ లబ్దిదారులకు సూపర్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో దీపావళి పండుగ వస్తున్న క్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనుంది. ఈ మేరకు గుజరాత్‌లో జరిగిన కార్యక్రమంలో 24వ విడత సొమ్మును ప్రధాని మోదీ స్వయంగా విడుదల చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం దీపావళి గిఫ్ట్ అందించింది. పీఎం కిసాన్ 24వ విడత నిధులను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. గుజరాత్‌లో జరిగిన సభలో వీటిని రిలీజ్ చేశారు. దీంతో లబ్దిదారుల అకౌంట్లలో రూ.2 వేల చొప్పున జమ అయ్యాయి. తొలుత ఈ నిధులు బ్యాంకులకు అందుతాయి. అనంతరం బ్యాంకులు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి రిలీజ్ చేస్తాయి. రైతులకు ఈ నిధులు అందటానికి కొద్ది సమయం పట్టే అవకాశముంది. మొత్తం 9.34 కోట్ల మంది రైతులకు రూ.18,680 కోట్లు మోదీ విడుదల చేశారు. పీఎం కిసాన్‌కు ఈకేవైసీని కేంద్రం తప్పనిసరి చేసింది. దీంతో కేవైసీ ప్రక్రియ పూర్తి చేసినవారికి నిధులు అందనున్నాయి. కేవైసీ పెండింగ్‌లో ఉన్నవారికి నిధులు నిలిచిపోనున్నాయి. మళ్లీ కేవైసీ ప్రక్రియ పూర్తి చేస్తే నిధులు బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయి.

మీకు పడ్డాయో.. లేదో చెక్ చేసుకోవడం ఎలా

పీఎం కిసాన్ పోర్టల్ ఓపెన్ చేయాలి
అనంతరం ఫార్మర్స్ కార్నర్‌లో నో యువర్ స్టేటస్ ఆప్షన్ ఎంచుకోవాలి
పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ నెంబర్, క్యాప్చా ఎంటర్ చేసి గెట్ ఓటీపీపై క్లిక్ చేయాలి
పీఎం కిసాన్ పోర్టల్‌లో లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేయాలి
అనంతరం సబ్మిట్‌పై క్లిక్ చేయాలి
ఇన్‌స్టాల్‌మెంట్ కేటగిరీలో 24వ ఇన్‌స్టాల్‌మెంట్ ఆప్షన్ ఎంచుకోవాలి
మీకు పీఎం కిసాన్ నిధులు పడ్డాయో.. లేదో తెలుస్తుంది
సిస్టమ్‌లో అప్డేట్ కాదానికి కాస్త ఆలస్యం కావొచ్చు

మూడు విడతలుగా నగదు..

పీఎం కిసాన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2018లో ప్రారంభించింది. 2019 నుంచి ఈ పథకం అమల్లోకి తెచ్చింది. ఈ స్కీమ్ కింద ప్రతీ ఏడాది రైతులకు రూ.6 వేల ఆర్థిక సాయం అందిస్తోంది. వీటిని రూ.2 వేల చొప్పున మూడు విడతలుగా జమ చేస్తోంది. అంటే ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి జమ చేస్తోంది. ఇటీవల ఈ పథకాన్ని 2026-27 నుంచి 2030-31 వరకు కొనసాగించేందుకు మంత్రివర్గం ఆమోదం కూడా తెలిపింది. ఇందుకోసం రూ.3.15 కోట్ల కేటాయించింది. 23 విడతలుగా ఇప్పటివరకు రూ.4.47 లక్షల కోట్లు రైతులకు అందించింది. ఈ నగదును రైతుల తమ పంట పెట్టుబడి కోసం ఉపయోగించుకోవచ్చు. ఎరువులు, యంత్రాల కొనుగోలు, కూలీల ఖర్చులు వంటి వాటి కోసం వినియోగించుకోవచ్చు. ఈ స్కీమ్ వల్ల దేశంలో కోట్లాది మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. వీరిలో మహిళా రైతులు కూడా లక్షలాది మంది ఉన్నారు. త్వరలో దీపావళి పండుగ రానున్న వేళ ఈ నిధులు అందటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పీఎం కిసాన్ నిధులు మీకు అందలేదా..?
ఈ నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చు అంతా ఫ్రీ



కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులను ఇవాళ విడుదల చేయగా.. రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ అవుతున్నాయి. అయితే మీకు అన్ని అర్హతలు ఉండి నిధులు అందకపోతే ఫిర్యాదు చేయవచ్చు. హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఇదెలా అనేది చూద్దాం. పీఎం కిసాన్ నిధులను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. లబ్దిదారుల అకౌంట్లలో రూ.2 వేల చొప్పున జమ చేశారు. గుజరాత్‌లోని బనస్కాంతలో జరిగిన సభలో 24వ విడత సొమ్మును రిలీజ్ చేశారు. ఈ నిధులను విడుదల చేసిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ పథకం దేశంలోని కోట్లామంది రైతుల జీవితాల్లో వెలుగు నింపిందని అన్నారు. ఈ విడతలో మొత్తం 93.4 మిలియన్ల మంది రైతులకు రూ.18,690 కోట్లు బదిలీ చేశారు. దీపావళికి పండుగకు మరో కొద్ది రోజులు మాత్రమే సమయం ఉండటంతో పండుగ కానుకగా ఈ నిధులను కేంద్రం విడుదల చేసింది. అయితే పీఎం కిసాన్ అందకపోతే ఏం చేయాలి? ఎలా ఫిర్యాదు చేయాలి? అనేది చూద్దాం.

ఈ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయండి

మీకు అర్హత ఉండి పీఎం కిసాన్ నిధులు అందకపోతే కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన హెల్ప్ లైన్ నెంబర్లకు ఎప్పుడైనా కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. 155261 (టోల్-ఫ్రీ) లేదా 011-24300606 ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. ఇక కిసాన్ ఈ-మిత్ర వాట్సప్ చాట్ బాట్ ద్వారా కూడా సమాచారం పొందవచ్చు. పీఎం కిసాన్ పోర్టల్ లేదా యాప్‌లో ఈ చాట్ బాట్ అందుబాటులో ఉంటుంది. ఇక మీ సమీపంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చు. ఇటీవల కేంద్రం అనర్హులుగా తేలిన 10 లక్షల మందిని ఈ స్కీమ్ లబ్దిదారుల జాబితా నుంచి పూర్తిగా తొలగించింది. దీంతో మీ అర్హతలను ఒకసారి పరిశీలించుకోవాలి. మాననీయ ప్రధానమంత్రీ శ్రీ నరేంద్ర మోదీ జీ ద్వారా ?18,690 కరోడ? సే అధిక కీ రాశి 24వీం కిస్త కే రూప మేం 9.34 కరోడ? సే అధిక కిసానోం కో పీఏమ-కిసాన సమ్మాన నిధి యోజనా కే తహత హస్తాంతరిత కీ జాఏగీ

బనాసకాంఠా, గుజరాత ??? 30 అక్టూబర 2026, శుక్రవార
#PMKisan https://t.co/wEHmGUetVm
PM Kisan Samman Nidhi (@pmkisanofficial) October 30, 2026

ఎటువంటి పరిస్థితుల్లో నిలిచిపోవచ్చు

అర్హులైనవారి పేరుపై సాగు భూమి కలిగి ఉండాలి
ఉమ్మడి కుటుంబంలో ఇద్దరు కుటుంబసభ్యులకు ఈ ప్రయోజనం అందదు. కేవలం ఒక్కరికి మాత్రమే అందుతుంది
భూమి రికార్డులు పీఎం కిసాన్ పోర్టల్‌లో సీడింగ్ అయి ఉండాలి
కేవైసీ పూర్తి చేసి ఉండటంతో పాటు బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ లింక్ అయి ఉండాలి
మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేయర్లు, జిల్లా పంచాయతీ అధ్యక్ష కుటుంబాలు ఈ పథకానికి అనర్హులు
కుటుంబసభ్యులు ఎవ్వరూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండకూడదు
ప్రస్తుతం పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, మాజీ ప్రభుత్వ ఉద్యోగులు అనర్హులు
కుటుంబసభ్యుల్లో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే ఇది వర్తించదులకు రూ.10 కంటే ఎక్కువ పించన్ పొందుతున్నవారు
వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టర్డ్ అకౌంటెంట్లు ఆర్కిటెక్టుల వంటి వృత్తి నిపుణులకు ఈ పథకం వర్తించదు

బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి అలర్ట్ మినిమం బ్యాలెన్స్
బ్యాంకులు ఎలా లెక్కిస్తాయంటే..? రూల్స్ ఇవే



సేవింగ్స్ అకౌంట్లో మినిమం బ్యాలెన్స్ ఉంచకపోతే బ్యాంకులు జరిమానా విధిస్తూ ఉంటాయి. దీంతో మన బ్యాంక్ బ్యాలెన్స్ మైనస్‌లోకి వెళుతూ ఉంటుంది. అయితే మినిమం బ్యాలెన్స్ నియమాలు ఏంటి..? బ్యాంకులు ఎందుకు జరిమానా విధిస్తాయి? అనే ప్రశ్నలు చాలామందిలో ఉంటాయి. వాటికి సమాధానాలు ఇప్పుడు చూద్దాం.

దాదాపు ప్రతీఒక్కరికీ సేవింగ్స్ అకౌంట్ అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఈ అకౌంట్లో మనం మినిమం బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. ఒక్కో బ్యాంక్‌కు ఒక్కొలా కనీస నిల్వ నియమాలు ఉంటాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో తక్కువ పరిమితి ఉంటే.. ప్రైవేట్ బ్యాంకుల్లో ఎక్కువ లిమిట్ ఉంటుంది. కొన్ని బ్యాంకుల్లో అసలు లిమిట్ అనేది ఉండదు. లిమిట్‌కు తగ్గట్లు మినిమం బ్యాలెన్స్ మెయింటైన్ చేయని పక్షంలో బ్యాంకుల జరిమానా విధిస్తూ ఉంటాయి. జరిమానాలు బ్యాంకును బట్టి మారతాయి.

1 / 5

బ్యాంక్ నిర్దేశించిన కనీస నిల్వను మీ బ్యాంకులో నిరంతరం ఉంచుకోవాలి. అకౌంట్ కేటగిరీ, నగరం, పట్టణం, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ఒక్కో ప్రాంతంలో ఒక్కొలా లిమిట్ నిర్ణయిస్తారు. మీ బ్యాంక్ అకౌంట్లో ఈ నియమాలను పాటించకపోతే వెంటనే పనాల్టీ పడుతుంది. అయితే బ్యాంకులు ఎందుకు జరిమానా విధిస్తాయనే అనుమానం చాలామందికి ఉంటుంది. బ్యాంక్ సేవలను కస్టమర్లకు మెరుగ్గా అందించేందుకు వీటిని వసూలు చేస్తారు.

2 / 5

కస్టమర్లకు బ్యాంకులు ఏటీఎం, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, కస్టమర్ సేవలు అందిస్తోంది. అలాగే కార్యాలయాల నిర్వహణ, సిబ్బంది జీతాల కోసం బ్యాంకులు చాలా ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. దీంతో వినియోగదారుల నుంచి వసూలు చేసే జరిమానాలు కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగపడతాయి. అయితే రెండు రకాలుగా కనీస నిల్వను లెక్కిస్తారు. అందులో ఒకటి రోజువారీ నిర్దిష్ట మొత్తం.

3 / 5

తొలి పద్ధతి ప్రకారం మీ బ్యాంక్ అకౌంట్లో ప్రతీరోజూ నిర్దిష్ట మొత్తం కలిగి ఉండాలి. ఇక రెండో పద్ధతి.. మీ బ్యాంక్ అకౌంట్‌లోని నెలసరి సగటు మొత్తం ఆధారంగా లెక్కిస్తారు. నెలవారీ సగటు నిల్వ-హామీ విధానంలో లెక్కింపు చేపడతారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనవరి 1,2026 నుంచి కనీస నిల్వ నిబంధలను ఎత్తివేసింది. బేసిక్ సేవింగ్స్ అకౌంట్, జన్ ధన్ ఖాతాలపై పరిమితిని ఎత్తివేసింది.

4 / 5

ఇక శాలరీ అకౌంట్లకు కనీస నిల్వ నిబంధనలు వర్తించవు. వీటిలో జీరో బ్యాలెన్స్ ఉన్నా ఎలాంటి పెనాల్టీలు పడవు. కానీ మీరు కంపెనీ మారినప్పుడు వేరే బ్యాంక్ అకౌంట్ ఇవ్వవచ్చు. ఇలాంటప్పుడు పాత కంపెనీకి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లో కనీస నిల్వ ఉంచకపోతే అది సాధారణ సేవింగ్స్ అకౌంట్‌లా మారుతుంది.

ఆర్డివో, సూపరిం డెంట్ కి వినతి పత్రం అందజేత

సయ్యద్ ఫారూఖ్ ఏ ఐ ఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి



ప్రజా తెలుగు శక్తిలిఅక్టోబర్: 31(మిర్యాలగూడ) మిర్యాలగూడ పట్టణంలో ఎంఐఎం పార్టీ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకార్యాలయంలో, సూపరింటెండెంట్ కి వినతిపత్రం సమర్పించారు . స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న, భారత దేశంలో ముస్లిం రెజిమెంట్ లేదు .ఇతర మద్రాస్ రెజిమెంట్, మరియు పంజాబ్, రెజిమెంట్, రాజపుత్ర రైఫిల్స్ మరియు ఇలా అనేక రెజిమెంట్లు ఉన్న100 డివిజన్ల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షారుఖ్ ఏఐ ఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి. బిఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య. గిరిజన నాయకుడు రమావత్ కిషన్ లాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

రైళ్లల్లో లోయర్ బెర్త్ కావాలా..?
ఈ ఆప్షన్ అసలు మర్చిపోవద్దు ఇలా చేస్తే పొందే ఛాన్స్

రైళ్లల్లో ప్రయాణించేటప్పుడు లోయర్ బెర్త్‌ను ఎక్కువమంది ఇష్టపడుతుంటారు. ఎందుకంటే పై బెర్త్‌కి ఎక్కాలంటే కాస్త సమస్యగా ఉంటుంది. అదే లోయర్ బెర్త్‌లో అయితే హాయిగా బయటి ప్రాంతాలను చూస్తూ ప్రయాణించవచ్చు. అయితే సీనియర్ సిటిజన్లు, గర్భిణులు, 45 ఏళ్లు దాటిన మహిళలకు లోయర్ బెర్త్ కేటాయింపుల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

వయో వృద్ధులు, గర్భిణులు, 45 ఏళ్లు దాటిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తోంది రైల్వేశాఖ. వీరికి బెర్త్‌ల కేటాయింపుల్లో ప్రయారిటీ ఇస్తోంది. వీరి కోసం ప్రత్యేకంగా లోయర్ బెర్త్ కోటా అమలు చేస్తోంది. సీనియర్ సిటిజన్లు, గర్భిణులు పైన ఉండే బెర్త్‌లకు ఎక్కలేరు. దీంతో వీళ్లు రైళ్లల్లో లోయర్ బెర్త్‌లు పొందవచ్చు. వీరి కోసం రైల్వేశాఖ పరిమిత సంఖ్యలో ప్రత్యేక బెర్త్‌లు కేటాయిస్తోంది. ఈ ప్రత్యేక కోటా తక్కువ సంఖ్యలో ఉంటుంది కాబట్టి ఖచ్చితంగా అందరికీ లోయర్ బెర్త్‌లు వచ్చే అవకాశం ఉండదు.

1 / 5

ఒక్కో క్లాసులో ఒక్కొలా సీనియర్ సిటిజన్లు, గర్భిణులు, 45 ఏళ్లు దాటిన మహిళల కోసం ప్రత్యేక రిజర్వ్ బెర్త్‌లు ఉంటాయి. స్లీపర్ క్లాసుల్లో ప్రతీ బోగీలో 6 నుంచి 7 లోయర్ బెర్త్‌లు, థర్డ్ ఏసీలో 4 నుంచి 5 బెర్త్‌లు, సెకండ్ క్లాస్ రిఫ్రిజిరేటెడ్ కంపార్ట్‌మెంట్‌లో 3 నుంచి 4 బెర్త్‌లు రిజర్వ్ చేసి ఉంటాయి. ప్రయారిటీ ప్రకారం ముందుగా బుకింగ్ చేసుకున్నవారికి ఈ బెర్త్‌లు దక్కుతాయి. పరిమితి దాటాక సాధారణ ప్రయాణికుల్లాగే వీరికి సిస్టమ్ ఆటోమేటిక్‌గా బెర్త్‌ల కేటాయింపు జరుపుతుంది.

2 / 5

ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకునే సమయంలో వయస్సును సరిగ్గా నమోదు చేయాలి. లోయర్ బెర్త్ ఎంపిక సెలక్ట్ చేసుకోవాలి. ప్రయాణికుడి పేరు, వయస్సు సరిగ్గా నమోదు చేయడం



ద్వారా లోయర్ బెర్త్ పొందే అవకాశముంటుంది. వయస్సు ఆధారంగా లోయర్ బెర్త్‌ల కేటాయింపు ఉంటుది కాబట్టి వయస్సు తప్పుగా నమోదు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మర్చిపోకుండా లోయర్ బెర్త్ ఆప్షన్ సెలక్ట్ చేసుకోవాలి.

3 / 5

లోయల్ బెర్త్ ఆప్షన్ ఎంచుకున్నంత మాత్రాన ఖచ్చితంగా ఆ బెర్త్‌నే వస్తుందని చెప్పలేం. ప్రయాణికుల రద్దీ, సంఖ్య, రైల్వే నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. లోయర్ బోర్త్ లభించదని అనుకున్న పక్షంలో ప్రత్యామ్నాయ రైలు లేదా వేరే సమయాన్ని ఎంచుకోవడం మంచిది. మీరు ఏ రైల్లో అయితే ప్రయాణిస్తున్నారో.. ఆ రైల్లో అందుబాటులో ఉన్న బెర్త్‌ల లభ్యతను ముందుగా తనిఖీ చేసుకోవాలి. క్లాస్‌ను బట్టి సీట్ల లభ్యత మారుతూ ఉంటుంది. బుకింగ్ సమయంలో మీరు బుక్ చేసుకునే క్లాసులో సీట్ల లభ్యత గురించి చెక్ చేయండి

4 / 5

టికెట్ల బుకింగ్ ప్రారంభమైన వెంటనే బుకింగ్ ప్రక్రియ మొదలుపెడితే లోయర్ బెర్త్ పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇక ప్రయాణం సమయంలో లోయర్ బెర్త్ ఖాళీ అయితే టికెట్ ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించి ఆ సీటు పొందవచ్చు. ఇక రైల్వే స్టేషన్లలో వృద్ధుల కోసం ప్రత్యక వీల్ చైర్లు కూడా అందుబాటులో ఉంటాయి. వీటిని ఉపయోగించుకోవచ్చు.

విద్యాలయాల్లోకి మత్తుమందుల వెల్లువ

మేల్కొనండి, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకూ విశ్రమించకండి అంటూ యువతకు దిశానిర్దేశం చేసిన స్వామి వివేకానంద... దేశాభివృద్ధికి వారే చోదకశక్తులు కావాలని పిలుపిచ్చారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, సాటిలేని మనోబలంతో యువతీ యువకులు సింహాల్లా ముందుకు దూకి భారతావని తలరాతను మార్చేస్తారని ఆయన ఆకాంక్షించారు. కానీ, వాస్తవంలో జరుగుతున్నదేంటి? కెరటాలను తలపించే ఉత్సాహం, ఆరోగ్యవంతమైన శరీరం, మానసిక దృఢత్వంతో ఆటపాటలు, చదువులు, ఉద్యోగ ఉపాధుల్లో దూసుకుపోవాల్సిన నవతరం మత్తుపదార్థాల ఊబిలో చిక్కిశల్యమవుతోంది. సమయపాలన, పట్టుదల, కష్టపడే స్వభావం అలవరచుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాల్సిన యువతలో అనేకమంది డ్రగ్స్‌కు బానిసలుగా మారి జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. విశ్వవిద్యాలయం అంటే దేశ భవిష్యత్తును నిర్మించే మహోన్నత ప్రాంగణం. విజ్ఞానాన్ని పంచుతూ, పరిశోధనలను ప్రోత్సహిస్తూ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ దేశానికి పనికొచ్చే పౌరులను అందించే పవిత్ర ప్రదేశమది. అలాంటి వాటిలోకి కొన్నేళ్లుగా యథేచ్ఛగా డ్రగ్స్ చొరబడుతుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. తాజాగా తెలంగాణ ఈగిల్ ఫోర్స్ హైదరాబాద్‌లోని మూడు విశ్వవిద్యాలయాల్లో నిర్వహించిన పరీక్షల్లో పలువురు విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటుపడినట్లు తేలింది. ముఖ్యంగా దేశంలోనే పేరుగాంచిన హెచ్‌సీయూలో పదుల సంఖ్యలో విద్యార్థులు గంజాయి తీసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. మొన్న ఆగస్టులోనూ ఇదే వర్సిటీలో స్టూడెంట్లకు గంజాయి విక్రయిస్తున్న పూర్వవిద్యార్థి అరెస్టు అయ్యాడు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడం ఏమిటి? ఏపీ, కేరళ, కర్ణాటక, పంజాబ్ తదితర రాష్ట్రాల్లోని కొన్ని వర్సిటీల్లోనూ గతంలో డ్రగ్స్ వాడకం వార్తల్లో నిలిచింది. ఇంతలా విద్యార్థులు దారితప్పుతుంటే తల్లిదండ్రులు, అధ్యాపకులు, వర్సిటీ అధికారులు ఏం చేస్తున్నట్లు? గతంలో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఒక పీజీ వైద్య విద్యార్థి డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడటం కలకలం సృష్టించింది. అంతకుముందు ధూల్‌పేటలో గంజాయి కొనేందుకు వెళ్లి ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదువుతున్న ఇద్దరు వైద్య విద్యార్థులు టీజీన్యాబ్ పోలీసులకు దొరికిపోయారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు ఇలా మత్తుకు చేరువవడం దేనికి సంకేతం? వర్సిటీలే కాకుండా ఇంజినీరింగ్, ఇతర కాలేజీలూ, కొన్నిచోట్ల పాఠశాలలకూ మాదక మహమ్మారి విస్తరించడం బుద్ధిజీవులందరినీ కలవరపాటుకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లోని పలు స్కూళ్లలో డ్రగ్స్ విచ్చలవిడిగా అందుబాటులో ఉంటున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కేరళలో పందకు పైగా స్కూళ్లు డ్రగ్స్ హాట్‌స్పాట్లుగా తయారైనట్లు అక్కడి ఎక్సైజ్ శాఖ నిరుడు స్వయంగా ప్రకటించింది. ఇలా లోకంపోకడ తెలియని వయసులోనే పిల్లల మెదళ్లను మత్తు మొద్దుబార్చితే ఇక దేశం గతేమవుతుంది! చెదుస్నేహాల మూలంగా యువత మత్తుపదార్థాలకు అలవాటుపడి అటు చదువును, ఇటు విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటోంది. ముఖ్యంగా వసతి గృహాల్లో ఉంటున్నవారిని పట్టించుకునేవారెవరూ లేకపోవడంతో పలువురు మరింతగా మత్తు గుప్పిట చిక్కుతున్నారు. డ్రగ్స్‌కు అలవాటుపడిన వారు అనంతరం విక్రేతల అవతారం ఎత్తుతున్నారు. ఆ క్రమంలో పోలీసు కేసుల్లో ఇరుక్కుని జైలుపాలవుతున్నారు. డ్రగ్స్ కొనేందుకు అవసరమైన సొమ్ములకోసం ఎంతోమంది చోరీలకు పాల్పడుతున్నారు. డబ్బులు ఇవ్వాలంటూ తల్లిదండ్రులపైనా దాడులకు ఒడిగడుతున్నారు. కొందరైతే డ్రగ్స్ కైపు తలకెక్కి హేయ నేరాలకూ పాల్పడుతున్నారు. ఇటీవల జనగామలో గంజాయి పీల్చి విచక్షణ కోల్పోయిన పదిమంది యువకులు ఒక యువతిపై సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. గంజాయి మత్తులో కొందరు దారిన వచ్చేపోయేవారిపై దాష్టీకాలకు దిగుతుండటంతో చాలాచోట్ల రాత్రిళ్లు బయటికి రావాలంటేనే జనం వణికిపోతున్నారు. డ్రగ్స్ మూలంగా ఇంతలా సమాజంలో అరాచకం ప్రబలుతున్నా యంత్రాంగం అడ్డుకోలేకపోతుండటం దురదృష్టకరం! పోలీసుల కళ్లుగప్పేందుకు ఇటీవల మత్తు దందాసురులు గంజాయిని చాక్లెట్లు, కేకుల రూపంలో విచ్చలవిడిగా మార్కెట్లలోకి వెల్లువెత్తిస్తున్నారు. మామూలు గంజాయికన్నా ఇవి మరింత హానికరమైనవని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. గంజాయి చాక్లెట్లు అయితే పాఠశాలల సమీపంలోని బడ్డీకొట్ల దగ్గరా దొరుకుతూ దేశాన్ని అంధకారంలోకి లాక్కుపోతున్నాయి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అందుబాటులో లేనివారైతే అత్యంత ప్రమాదకరమైన వైట్‌నర్ పీలుస్తూ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. అనంతపురం జిల్లాలో ఓ బాలుడు ట్యూబులకు పంక్చర్లు వేసే సొల్యూషన్ జెల్ పీల్చి ఊపిరితిత్తులు పాడై కొద్దిరోజుల కిందట మృతి చెందాడు. జాతి జవజీవాలను పీల్చి పిప్పిచేస్తున్న మత్తుమందుల నుంచి నవతరాన్ని కాపాడుకోవాలంటే- ముందుగా అధికారగణం వాటి అక్రమ రవాణాను ఎక్కడికక్కడ అడ్డుకోవాలి. కేవలం కిందిస్థాయి విక్రేతలను పట్టుకోవడమే కాకుండా వెనకుండి దందా నడిపించే కింగ్‌పిన్‌లను కటకటాల వెనక్కి నెట్టి త్వరగా శిక్షలు పడేలా చూడాలి. కానీ, అధికారిక లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల డ్రగ్స్ కేసులు పెండింగ్‌లో పడి ఉన్నాయి. ఇలాంటప్పుడు ఇక మత్తు దందాసురులకు భయం ఎక్కడుంటుంది!? డ్రగ్స్‌కు అలవాటైనవారు ఎప్పుడూ ఒంటరిగా ఉండటానికి ఇష్టపడుతుంటారు. అకస్మాత్తుగా చదువులో బాగా వెనకబడతారు. క్లాసులకు సరిగ్గా వెళ్లరు. కోపం, చిరాకు ఎక్కువవుతాయి. మాటిమాటికీ డబ్బులు అడుగుతుంటారు. వీటన్నింటి బట్టి పిల్లలు డ్రగ్స్‌కు అలవాటైనదీ లేనిదీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. ఒకవేళ మత్తుమందులు తీసుకుంటున్నట్లు గుర్తిస్తే తక్షణం డీ అడిక్షన్ కేంద్రానికి తీసుకెళ్లాలి. పిల్లలు ఆ వ్యసనంలోంచి పూర్తిగా బయటపడేదాకా కన్నవారు అన్నిరకాలుగా మద్దతుగా నిలవాలి. సినిమాలు, వెబ్‌సిరీస్‌లలో ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ వినియోగాన్ని సాధారణ విషయంగా చూపించడమూ సమాజానికి చేటు చేస్తోంది. అందువల్ల ప్రభుత్వాలు అలాంటి పెడపోకడలను నియంత్రించాలి. విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధానికి ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేసినా అవి సక్రమంగా పనిచేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. ఇకపై వాటిని క్రియాశీలకం చేసి డ్రగ్స్ వల్ల ఎలాంటి అనర్థాలు సంభవిస్తాయన్న దానిపై విస్తృతంగా అవగాహన కల్పించాలి. యువతే ఏ దేశానికైనా పెన్నిధి. వారు దారితప్పితే సామాజికంగా ఆర్థికంగా జాతికి పెనునష్టాలు తప్పవు. ఈ వాస్తవాన్ని గుర్తించి ప్రభుత్వాలు ఇప్పటికైనా తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే అవి నిత్యం సెలవిచ్చే యువజనాభివృద్ధి నిజమవుతుంది!

భారత్?కు వరుసగా మూడో ఓటమి- ఫైనల్ రేసు నుంచి ఔట్

హాంగ్?కాంగ్ సిక్సెస్ టోర్నమెంట్‌లో టీమ్ఇండియా వరుసగా మూడు మ్యాచ్‌లలో ఓడిపోయింది.



క్రికెట్ టోర్నమెంట్ ఏదైనా అందులో భారత జట్టు బరిలో దిగుతుందంటే అంచనాలు పీక్స్?లో ఉంటాయి. ఫైనల్? పోటీకి తప్పకుండా అర్హత సాధిస్తుందనే నమ్మకం ఉంటుంది. కానీ, తాజాగా 2026 హాంగ్ కాంగ్ సిక్సెస్ టోర్నమెంట్‌లో మాత్రం భారత జట్టుకు నిరాశ ఎదురైంది. ఈ టోర్నీలో ఫైనల్? రేసు నుంచి టీమ్ఇండియా నిష్క్రమించింది.

వరుసగా ఓటములు

ఈ టోర్నీలో కృనాల్ పాండ్య నేతృత్వంలో బరిలో దిగిన భారత్ ప్రదర్శన అత్యంత నిరాశాజనకంగా సాగింది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఢీ కొట్టిన టీమ్ఇండియా ఓడిపోయింది. తర్వాత యూఏఈతో మ్యాచ్?లోనైనా విజయం సాధిస్తుందని అనుకుంటే, అక్కడా నిరాశే ఎదురైంది. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్?లోనూ భారత్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇక గ్రూప్ దశలో ఇంగ్లాండ్?తో జరిగిన చివరి మ్యాచ్‌లో కూడా టీమ్ఇండియా ఓడిపోయింది.మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 6 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది. మార్టిన్ ఆండర్సన్ 51 పరుగులు, బెర్నార్డ్ 35 పరుగులు చేశారు. ఛేదనలో భారత్ పోరాడినప్పటికీ 121 పరుగులకే పరిమితమై, 3 రన్స్ తేడాతో ఓడిపోయింది. భారత బ్యాటర్లు రాహుల్ త్రిపాఠి 56 పరుగులు, శశాంక్ 29 పరుగులు, క్రునాల్ పాండ్యా 28 పరుగులు చేశారు. దీంతో వరుసగా మూడు ఓటములు ఎదురవడంతో టీమ్ఇండియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది.

భారత మహిళా క్రికెట్‌కు 50 ఏళ్లు.. నాటి కష్టాలను గుర్తుచేసుకున్న శుభాంగి కులకరి

ఆ రోజుల్లో సొంత ఖర్చులతో రైళ్లలో ప్రయాణించి ఆడేవాళ్లమని వెల్లడ



బీసీసీఐతో విలీనం తర్వాతే మహిళా క్రికెట్ దశ మారిందన్న శుభాంగినేటి తరానికి అందుతున్న సౌకర్యాలు, డబ్ల్యూపీఎల్‌పై హర్షంగతేడాది ప్రపంచకప్ గెలవడం తమ కల నెరవేరిన క్షణమని వ్యాఖ్యభారత మహిళా క్రికెట్ చరిత్రలో శనివారం ఒక సువర్ణాధ్యాయం. సరిగ్గా 50 ఏళ్ల క్రితం, 1976 అక్టోబర్ 31న, భారత మహిళల జట్టు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో వెస్టిండీస్‌తో తమ మొట్టమొదటి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఆ చారిత్రక మ్యాచ్‌లో భాగమైన మాజీ కెప్టెన్, లెజెండరీ స్పిన్నర్ శుభాంగి కులకర్ణి, ఈ స్వర్ణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఆనాటి జ్ఞాపకాలను 'బీసీసీఐ.టీవీ'తో పంచుకున్నారు."ఆ రోజు డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నాం. మాలో చాలామంది 17-18 ఏళ్ల వయసున్న కాలేజీ అమ్మాయిలమే. అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నామన్న ఆనందం మాటల్లో చెప్పలేనిది" అని శుభాంగి గుర్తుచేసుకున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన ఆమె, ఆ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనే 48 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించారు.అయితే, ఆ ప్రయాణం పూలపాన్పు కాదని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామని ఆమె తెలిపారు. "అప్పట్లో క్రికెట్ ఆడటానికి ఇంట్లో అనుమతి తీసుకోవడమే పెద్ద సవాల్. గాయాలవుతాయని, ఎండలో ఆడితే నల్లబడిపోతామని తల్లిదండ్రులు భయపడేవారు. దేశవాళీ టోర్నీలకు సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని, కొన్నిసార్లు రిజర్వేషన్ లేని రైలు బోగీల్లో ప్రయాణించేవాళ్లం" అని ఆనాటి కష్టాలను వివరించారు.మహిళా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా, 2006లో దానిని బీసీసీఐలో విలీనం చేయడంలో శుభాంగి కీలక పాత్ర పోషించారు. శరద్ పవార్ సహకారంతో జరిగిన ఈ విలీనమే మహిళా క్రికెట్ దశను మార్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. "ఆ విలీనం తర్వాతే అమ్మాయిలకు మెరుగైన సౌకర్యాలు అందడం మొదలైంది. నాటి మా కష్టాలతో పోలిస్తే, నేటి తరానికి బీసీసీఐ అద్భుతమైన వసతులు కల్పిస్తోంది. ఫైవ్-స్టార్ హోటళ్లలో బస, విమాన ప్రయాణాలు, టాప్-క్లాస్ గ్రౌండ్స్ చూస్తుంటే గర్వంగా ఉంది" అని ఆమె అన్నారు. ముఖ్యంగా సమాన మ్యాచ్ ఫీజులు, సెంట్రల్ కాంట్రాక్టులు, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రాకతో క్రీడాకారుల భవిష్యత్తుకు పూర్తి భరోసా లభించిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత జట్టు తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలవడం తమలాంటి మాజీ క్రీడాకారుల కల నెరవేరిన క్షణమని శుభాంగి ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే 2027లో తొలిసారిగా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సరైన నిర్ణయమని, ఇది మహిళా క్రికెట్ అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

కివీస్?తో వన్డే సిరీస్ : ప్రసిద్ధ్ కృష్ణ ఔట్- కశ్మీర్ బౌలర్‌కు గోల్డెన్ ఛాన్స్

న్యూజిలాండ్?తో వన్డే సిరీస్?కు ప్రసిద్ధ్ కృష్ణ రిప్లేస్?మెంట్?ను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. అతడి స్థానంలో కశ్మీర్ పేసర్ చోటు దక్కించుకున్నాడు.?



భారత్ - న్యూజిలాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 4న ప్రారంభం కానుంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ సిరీస్?లో ఆడనుండడంతో అందరి ఫోకస్ ఈ సిరీస్?పైనే ఉండనుంది. అయితే ఈ సిరీస్?కు ముందు టీమ్ఇండియాకు షాక్ తగిలింది. గాయం కారణంగా ప్రసిద్ధ్ కృష్ణ తొలి మూడు వన్డే మ్యాచ్‌లకు దూరమైనట్లు బీసీసీఐ ప్రకటించింది. అతడి స్థానాన్ని కశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీతో భర్తీ చేయనున్నట్లు బోర్డు ఎక్స్?లో పోస్టు షేర్ చేసింది.ప్రసిద్ధ్ కృష్ణ గాయం నుంచి పూర్తిగా కోలుకోలేకపోవడంతో అతడిని వన్డే సిరీస్ నుంచి తప్పించాలని బీసీసీఐ నిర్ణయించింది. మొదటి మూడు వన్డేలకు ఎంపికైన ప్రసిద్ధ్ స్థానంలో ఇప్పుడు ఆకిబ్ నబీ జట్టులోకి వచ్చాడు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఆకిబ్ ఇప్పటికే నాలుగు, ఐదో మ్యాచ్?ల కోసం జట్టులో ఉన్నాడు. అంటే ఇప్పుడు ఆకిబ్ సిరీస్? మొత్తానికిఅందుబాటులో ఉంటాడు. దీంతో ఇది అతడికి గోల్డెన్ ఛాన్స్ అని చెప్పవచ్చు.దేశవాళీ క్రికెట్‌లో జమ్ముకశ్మీర్ తరపున ఆకిబ్ నబీ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దీంతో ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనే అతడు టీమ్ఇండియాలో అరంగేట్రం చేశాడు. కానీ ఆ మ్యాచ్?లో మాత్రం ఆకిబ్ ప్రభావం చూపించలేదు. ఒక్క వికెట్ కూడా తీయకుండానే 8.5 ఓవర్లు వేసి 84 పరుగులు ఇచ్చాడుఅయితే ఆకిబ్ ప్రధానంగా స్వింగ్ బౌలర్ కావడంతో, న్యూజిలాండ్‌లోని పరిస్థితులు అతనికి అనుకూలించే అవకాశం ఉంది.ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు టీ20 సిరీస్ ఆడుతోంది. ఐదు మ్యాచ్?ల సిరీస్?ను ఇప్పటికే 3-1తో కైవసం చేసుకుంది. ఆఖరి వన్డే నవంబర్ 01న జరగనుంది. ఈ సిరీస్ ముగిసిన మూడు రోజులకే టీమ్ఇండియా వన్డే ఫార్మాట్?లోకి మారనుంది. కివీస్ గడ్డపై ఇప్పటికే టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ వన్డే సిరీస్‌ను కూడా గెలవాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది.

87 పరుగుల ఓటమి ఎఫెక్ట్..

ఐదో టీ20లో భారత్ భారీ మార్పులు?

చివరి టీ20లో మార్పులకు భారత్ యోచనవైభవ్ సూర్యవంశీకి అవకాశం దక్కే ఛాన్స్



సంజూ శాంసన్ స్థానంపై ఉత్కంఠశ్రేయస్ అయ్యర్ భారీ ఇన్నింగ్స్‌పై ఆశలుకుల్దీప్, వరుణ్‌లకు చోటు దక్కవచ్చున్న కోచ్న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌ను విజయంతో ముగించడమే లక్ష్యంగా టీమిండియా చివరి పోరుకు సిద్ధమవుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 3-1తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ.. ఆక్లాండ్‌లో ఎదురైన 87 పరుగుల భారీ ఓటమి భారత జట్టును ఆలోచనలో పడేసింది. దీంతో ఆదివారం హామిల్టన్‌లో జరిగే ఐదో టీ20లో తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి అవకాశం కల్పిస్తారా? సంజూ శాంసన్‌ను పక్కన పెడతారా? అన్నది ఆసక్తికరంగా మారింది.సిరీస్ తొలి మ్యాచ్‌లో 67 పరుగులు చేసిన సంజూ.. ఆ తర్వాత వరుసగా 14, 18, 4 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో అతడి స్థానంలో వైభవ్‌ను ఆడించే అవకాశాలున్నాయని విశ్లేషకులు అంటున్నారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా నిలకడగా రాణించలేకపోతున్నాడు. వెస్టిండీస్‌తో లక్నోలో తొలి టీ20 సెంచరీ సాధించిన తర్వాత గత ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 40, 1, 16, 22, 42, 7, 5, 22 పరుగులు మాత్రమే చేశాడు. చివరి మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాలని అతడు భావిస్తున్నాడు.నమన్ ధీర్, నితీశ్ కుమార్ రెడ్డి లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌తో ఉపయోగపడుతున్నా.. బంతితో మాత్రం ఇంకా ప్రభావం చూపలేదు. మరోవైపు పరిస్థితులను బట్టి కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలను తుది జట్టులోకి తీసుకునే అవకాశముందని స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే సంకేతాలిచ్చాడు. అయితే, వీరిలో ఒకరిని తీసుకోవాలంటే నమన్ ధీర్‌ను తప్పించాల్సి రావచ్చు. అలా చేస్తే బ్యాటింగ్ డెప్త్ తగ్గడంతో పాటు పార్ట్‌టైమ్ ఆఫ్‌స్పిన్ సేవలూ దూరమవుతాయి.మరోవైపు గ్లెన్ ఫిలిప్స్ ఫామ్‌పై న్యూజిలాండ్ భారీ ఆశలు పెట్టుకుంది. ఆక్లాండ్‌లో అద్భుత సెంచరీ చేసిన అతడు.. నాలుగు మ్యాచ్‌ల్లో 276 పరుగులు చేశాడు. ఐదు మ్యాచ్‌ల ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో మార్క్ చాప్‌మన్ (290) తర్వాతి స్థానంలో ఉన్నాడు. ఆక్లాండ్‌లో అర్ధశతకం బాదిన మైకేల్ బ్రేస్‌వెల్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడు.ఇరు జట్ల స్పిన్నర్ల మధ్య పోటీ కూడా కీలకం కానుంది. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఈ సిరీస్‌లో నిలకడగా బౌలింగ్ చేస్తున్నాడు. శాంట్నర్ 55 శాతం బంతులను ఫుల్‌గా వేయగా, అక్షర్ 72 శాతం బంతులను షార్ట్‌గా సంధించాడు. హామిల్టన్ మైదానం కూడా చిన్నదే కావడంతో ఎడమచేతి వాటం స్పిన్నర్ల వ్యూహాలు మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపనున్నాయి.నవంబర్ 1న మధ్యాహ్నం 12.30 గంటలకు హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్‌లోనూ లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.

కివీస్‌పై భారీ ఓటమి.. కెప్టెన్ అయ్యర్ కెప్టెన్సీపై నీలినీడల

నాలుగో టీ20లో కివీస్‌పై 87 పరుగుల భారీ తేడాతో భారత్ ఓటమికెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వం, బ్యాటింగ్‌పై వెల్లువెత్తిన విమర్శలుఅయ్యర్ కెప్టెన్సీలో బౌలింగ్ ప్రణాళికలు సరిగా లేవన్న మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్టీ20 ఫార్మాట్‌లో భారత్‌కు పరుగుల పరంగా ఇది రెండో అతిపెద్ద పరాజయంసిరీస్ ఇప్పటికే గెలిచినప్పటికీ, ఈ ఓటమితో అయ్యర్ కెప్టెన్సీపై చర్చ



భారత టీ20 జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యూజిలాండ్‌తో ఆక్లాండ్‌లో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 87 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలవడంతో, అయ్యర్ కెప్టెన్సీతో పాటు అతని బ్యాటింగ్ ఫామ్‌పైనా ప్రశ్నలు మొదలయ్యాయి.ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే వరుసగా మూడు విజయాలతో కైవసం చేసుకుంది. అయితే, శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఓటమి తీరు జట్టులోని కొన్ని లోపాలను స్పష్టంగా బయటపెట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. గ్లెన్ ఫిలిప్స్ (49 బంతుల్లో 107), మైఖేల్ బ్రేస్‌వెల్ (25 బంతుల్లో 65) విధ్వంసకర బ్యాటింగ్‌తో 7 వికెట్ల నష్టానికి 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్ 172 పరుగులకే కుప్పకూలింది. టీ20 క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమి కావడం గమనార్హం.ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 11 బంతుల్లో 22 పరుగులు చేసి ఆడమ్ మిల్నే బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అంతకుముందే సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వంటి కీలక బ్యాటర్లు త్వరగా ఔట్ కావడంతో ఛేదన కష్టాల్లో పడింది. ఈ దశలో జట్టును ఆదుకోవడంలో కెప్టెన్‌గా అయ్యర్ విఫలమయ్యాడు.అయ్యర్ కెప్టెన్సీ వ్యూహాలపై భారత మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డెత్ ఓవర్ల కోసం అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్ వంటి స్పెషలిస్ట్ బౌలర్లను కాపాడకుండా, వారిని ముందుగానే ఉపయోగించడాన్ని కైఫ్ తప్పుబట్టారు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత్ 250కి పైగా పరుగులను మూడుసార్లు ప్రత్యర్థికి సమర్పించుకుందని ఆయన గుర్తుచేశారు.ఇక అయ్యర్ బ్యాటింగ్ ఫామ్ కూడా ఇటీవల ఆందోళనకరంగా మారింది. ఈ నెల ఆరంభంలో వెస్టిండీస్‌పై అజేయ శతకం సాధించిన తర్వాత, అతడు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయాడు. కెప్టెన్‌గా ఇప్పటివరకు 25 టీ20 మ్యాచ్‌లకు సారథ్యం వహించగా, 14 విజయాలు, 9 ఓటములు, 2 ఫలితం తేలని మ్యాచ్‌లు ఉన్నాయి. సిరీస్ గెలిచినప్పటికీ, ఆక్లాండ్‌లో ఎదురైన ఘోర పరాజయంతో అయ్యర్ తీసుకున్న నిర్ణయాలు, వ్యక్తిగత ప్రదర్శన తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

ఆ క్రెడిట్ అతనికే దక్కుతుంది: అభిషేక్ శర్మపై యువరాజ్ సింగ్ ప్రశంసలు

అభిషేక్ శర్మ కష్టానికి తగిన ఫలితం దక్కిందన్న యువరాజ్టీ20 ర్యాంకింగ్స్‌లో మళ్లీ నెం.1 స్థానానికి చేరిన అభిషేక్న్యూజిలాండ్‌పై 38 బంతుల్లో 113 పరుగులు చేసిన యంగ్ ఓపెనర్టీ20ల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయుడిగా కోహ్లీని అధిగమించిన అభిషేక్ఆధునిక క్రికెటర్లు రాణించడానికి స్పోర్ట్స్ సైన్స్ కారణమన్న యువీ



టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌పై మాజీ ఆల్‌రౌండర్, అతని మెంటార్ యువరాజ్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. అభిషేక్ కఠోర శ్రమ వల్లే అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ స్థాయికి ఎదిగాడని, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి నెం.1 స్థానాన్ని దక్కించుకోవడం వెనుక అతని కృషి అమోఘమని అన్నాడు.ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడిన విషయం తెలిసిందే. అక్టోబర్ 27న వెల్లింగ్‌టన్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లోనే 113 పరుగులు చేసి భారత్‌కు 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌తో భారత్ 3-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.ఒక కార్యక్రమంలో మాట్లాడిన యువరాజ్, అభిషేక్ విజయం గురించి ప్రస్తావించాడు. "అభిషేక్ శర్మ 30, 34 బంతుల్లో సెంచరీలు చేశాడు. ఇదంతా అతని కఠోర శ్రమకు ఫలితం అని నేను భావిస్తున్నాను. ఈ స్థాయికి రావడానికి అతను చాలా కష్టపడ్డాడు. ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో మళ్లీ నెం.1 స్థానానికి చేరుకున్నాడు. ఆ క్రెడిట్ అంతా అతనికే దక్కుతుంది" అని ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ వివరించాడు.ఈ సెంచరీతో టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు (11) చేసిన భారతీయ క్రికెటర్‌గా అభిషేక్ శర్మ నిలిచాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ (10) రికార్డును అధిగమించాడు. ప్రపంచవ్యాప్తంగా ఈ జాబితాలో క్రిస్ గేల్ (22), బాబర్ అజామ్ (13) తర్వాత మూడో స్థానంలో ఉన్నాడు.భారత ఆటగాళ్లలో, ముఖ్యంగా వైట్-బాల్ క్రికెట్‌లో వస్తున్న మెరుగుదలను కూడా యువీ ప్రశంసించాడు. మెరుగైన రికవరీ పద్ధతులు, స్పోర్ట్స్ సైన్స్ కారణంగా ఆటగాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకుంటున్నారని, తమ ప్రదర్శనను మెరుగుపరుచుకుంటున్నారని తెలిపారు. మొత్తం మీద, తన మెంటార్ అయిన యువరాజ్ మార్గదర్శకత్వంలో అభిషేక్ శర్మ అద్భుతంగా రాణిస్తూ టీమిండియాలో కీలక ఆటగాడిగా ఎదుగుతున్నాడు.

భారత్‌పై పాక్ గెలుపు.. ప్రధాని షెహబాజ్ షరీఫ్ పోస్టుపై ట్రోల్స్

హాంకాంగ్ సిక్సెస్ టోర్నీలో భారత్‌పై పాకిస్థాన్ విజయంజట్టును అభినందిస్తూ పోస్ట్ చేసిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్చిన్న టోర్నీ గెలుపునకు ప్రధాని స్పందించడంపై సోషల్ మీడియాలో చర్చ



షరీఫ్ పోస్ట్‌పై మిశ్రమంగా స్పందిస్తున్న నెటిజన్లు

హాంకాంగ్ వేదికగా జరుగుతున్న సిక్సెస్ టోర్నమెంట్‌లో భారత్‌పై పాకిస్థాన్ సాధించిన ఓ సాధారణ విజయం, ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. దీనికి కారణం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ఒక పోస్ట్. చిన్న టోర్నీలో గెలుపుకే ప్రధాని స్థాయిలో అభినందనలు తెలపడంపై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది.శుక్రవారం జరిగిన హాంకాంగ్ సిక్సెస్ 2026 గ్రూప్ 'సి' మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 6 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ కేవలం 11 బంతుల్లో 40 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అనంతరం 89 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్, కేవలం 3.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. పాక్ కెప్టెన్ అబ్బాస్ అఫ్రిది (8 బంతుల్లో 35), ఖవాజా నఫయ్ (12 బంతుల్లో 41 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో జట్టును గెలిపించారు.ఈ గెలుపు అనంతరం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "హాంకాంగ్ సిక్సెస్ 2026 ఓపెనింగ్ క్లాష్‌లో భారత్‌పై నాలుగు వికెట్ల అద్భుత విజయానికి మా అబ్బాయిలకు అభినందనలు! ఇది మంచి క్రికెట్ మ్యాచ్. మన ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తున్న పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ బృందాన్ని కూడా అభినందిస్తున్నాను" అని పోస్ట్ చేశారు.ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయింది. పలువురు నెటిజన్లు దీనిపై స్పందించారు. వరల్డ్ కప్, ఆసియా కప్ వంటి ప్రధాన టోర్నీలతో పోలిస్తే ఇది చాలా చిన్నదని, ఆరు ఓవర్ల ఫార్మాట్‌లో జరిగే ఈవెంట్‌కు ప్రధాని ఇంత ప్రాధాన్యం ఇవ్వడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో కీలక మ్యాచ్‌లలో భారత్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోవడాన్ని గుర్తుచేస్తూ, ఈ చిన్న గెలుపునకు సంబరపడటంపై సెటైర్లు వేశారు.మరోవైపు, షరీఫ్ ఈ మ్యాచ్‌ను "ఓపెనింగ్ క్లాష్" అని పేర్కొనడం కూడా చర్చనీయాంశమైంది. ఎందుకంటే, ఈ టోర్నీలో పాకిస్థాన్ అంతకుముందే యూఏఈతో ఒక మ్యాచ్ ఆడి ఓడిపోయింది. దీంతో ఇది పాకిస్థాన్‌కు తొలి మ్యాచ్ కాదని నెటిజన్లు గుర్తుచేశారు.

ఈ హీరోయిన్ అడుగుపెడితే చాలు.. సినిమా హిట్ అవ్వాల్సిందే..!

టాలీవుడ్‌లో కొంతమంది హీరో యిన్లు వరుస విజయాలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్ని స్తుంటారు. మొదట్లో పెద్దగా గుర్తింపు లేకపోయినా..చేసిన సినిమాలు విజయాలు సాధించడంతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించు కుంటారు. ఇప్పుడు అలాంటి గుర్తింపునే సొంతం చేసుకుంటోంది యంగ్ హీరోయిన్ రితికా నాయక్. ఆమె నటించిన సినిమాలు మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ అమ్మడిని లక్కీ హీరోయిన్ అంటూ ట్యాగ్ లైన్..కూడా వచేసింది. రితికా నాయక్ అశోక వనంలో అర్జున కల్యాణం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆమె తన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమా మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో రితికాకు టాలీవుడ్‌లో అవకాశాలు పెరిగాయి. ఆ తర్వాత కూడా ఆమె తన కెరీర్‌ను నెమ్మదిగా ముందుకు తీసుకెళ్ళింది. ఇక రితికా నాయక్ నటించిన మిరాయ్ సినిమా కూడా ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఈ సినిమాతో ఆమెకు మరింత మంది ప్రేక్షకులు దగ్గరయ్యారు. హాయ్ నాన్న సినిమాలో కూడా ఒక చిన్న పాత్ర చేసి ఆకట్టుకుంది. మొత్తానికి ఈ హీరోయిన్స్ సినిమాలో ఉంటే చాలా బిట్ అనే లాగా అనిపించింది. ఇప్పుడు రితికా నాయక్ పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. పవర్‌పేట సినిమా నుంచి విడుదలైన ప్రత్యేక వీడియోలో ఆమె అందం, గ్లామర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్నిస్తున్నాయి. ఈ వీడియోలో ఆమె లుక్ చూసిన కొందరు అభిమానులు టాలీవుడ్‌లో ఈ అమ్మడు మరింత బిజీ కావడం ఖాయమని కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడు దాకా ఎప్పుడు కనిపించనంత అందంగా ఈ హీరోయిన్ ఈ వీడియోలో.. కనిపించింది. సాధారణంగా కొత్త హీరోయిన్లకు వరుసగా విజయాలు రావడం అంత సులభం కాదు. మంచి కథలు ఎంచుకోవడం, నటనతో మెప్పించడం, ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలు చేయడం చాలా ముఖ్యం. రితికా నాయక్ విషయంలోనూ ఇవే అంశాలు ఆమె కెరీర్‌కు ఉపయోగపడుతున్నాయని చెప్పవచ్చు. నిన్న మొన్నటిదాకా సరైన స్క్రిప్టులు ఎంచుకొని ఈ హీరోయిన్ అడుగుపెడితే చాలు సూపర్ హిట్ అనిపించుకుంటూ వచ్చిన ఈ హీరోయిన్.. ఇప్పుడు పవర్ పేట వీడియోలో తన అందంతో మరోసారి ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది.



గ్లోబల్ ఫేస్ ఆఫ్ బ్యూటీగా అనన్య పాండే.. గ్లామర్ తోనే పిచ్చెక్కిస్తూ ఫోటోలకు ఫోజులు!

చిత్ర పరిశ్రమలోకి ఎంతోమంది సెలబ్రిటీ కిడ్స్ తమ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉపయోగించుకొని అడుగు పెడతారు. అయితే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం సులభమే అయినా ఆ స్థానాన్ని పదిలం చేసుకోవాలి అంటే తమ టాలెంటును నిరూపించుకోవాల్సి ఉంటుంది. అద్భుతమైన నటన, కథల ఎంపిక విషయంలో చాకచక్యంగా వ్యవహరిస్తే తప్ప ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టం. అయితే మరికొంతమంది కష్టాన్ని ఎదుర్కొంటూ.. తమ టాలెంట్ ని ఉపయోగించుకుంటూ.. అద్భుతమైన కథలతో ప్రేక్షకులను మెప్పిస్తూ తమకంటూ ఒక స్థానాన్ని పరిచయం చేసుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖ సెలబ్రిటీ కిడ్ అనన్య పాండే కూడా ఒకరు. శ్రీశాంశీ =ఖుఽ - 'దొంగ నా కొడుకు' నుంచి జోష్ పెంచే 'ఓ మై గాడ్' సాంగ్ రిలీజ్! నటుడు చుంకీ పాండే కూతురిగా ఇండస్ట్రీలోకి 2019లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 చిత్రంతో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ మంచి పేరు సొంతం చేసుకుంది. తన అద్భుతమైన నటనతో ఉత్తమ మహిళా అరంగేట్రం విభాగంలో ఫిలింఫేర్ అవార్డు అందుకున్న అనన్య.. ఫోర్బ్స్ ఆసియాలో అండర్ 30 జాబితాలో స్థానం కూడా సంపాదించుకుంది. ముఖ్యంగా అక్కడ హిట్ ప్లాప్ తో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంటూ మంచి ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్న ఈమె.. గత ఏడాది కేసరి చాప్టర్ 2 అనే కోర్టు రూమ్ డ్రామాలో లాయర్ పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాంటి అనన్య పాండే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ అభిమానులను అలరిస్తూ గ్లామర్ తో కుర్రకారు డ్రీమ్ గర్ల్ గా పేరు దక్కించుకున్న విషయం తెలిసిందే. అలాంటి అనన్య పాండే తాజాగా గ్లోబల్ ఫేస్ ఆఫ్ బ్యూటీ అవార్డు అందుకొని మరోసారి వార్తల్లో నిలిచింది. అంతేకాదు ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి. ప్రముఖ అంతర్జాతీయ లగ్జరీ ఫ్యాషన్ హౌస్ చేనెల్ రూపొందించిన పాల్ 2026 కలెక్షన్ నుండి ఈ క్లాసిక్ బ్లాక్ మినీ డ్రెస్ ను ఎంపిక చేసుకుంది. ఈ డ్రెస్ కి ముందు భాగం హై బటేవు నెక్, పొడవాటి చేతులతో చాలా సింపుల్ గా ఉంటుంది . కానీ వెనుక వైపు మాత్రం డీప్ బ్యాక్ లెస్ డిజైన్ అద్భుతమైన లుక్కుని ఇస్తుంది. డ్రెస్ వెనుక భాగంలో ఒక సన్నని బంగారు రంగు బాడీ చైను, మెడ వద్ద విలక్షణమైన పక్షి ఈకల తో డిజైన్ చేసిన ప్రత్యేక అలంకరణ స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తుంది. అలా మొత్తానికి అయితే ఈ లేటెస్ట్ బ్లాక్ మనీ అవుట్ ఫిట్ తో గ్లామర్ వలకబోస్తూ కుర్ర కారుకు నిద్ర లేకుండా చేస్తుంది ఈ ముద్ద గుమ్మ. ఇక ఈ డ్రెస్ కి సరిపోయేలా బంగారు రంగు చెవి రింగులు ధరించిన ఈమె.. జుట్టును చక్కగా పైకి ముడివేసి తన మేకోవర్ ను ఫుల్ ఫీల్ చేసుకుంది. ఇక ముంబైలో జరిగిన ఎల్లే ఇండియా బ్యూటీ అవార్డ్స్ వేడుక కోసం ఈమె ధరించిన ఈ లుక్కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ఈ అవార్డు వేడుకల్లోనే ఆమె గ్లోబల్ ఫేస్ ఆఫ్ బ్యూటీ అవార్డు సొంతం చేసుకుంది.





ప్రతి వారం ఇన్ని సినిమాలా? సంక్రాంతి వరకు థియేటర్లలో రచ్చే!



సినిమా పిచ్చి ఉన్న ప్రేక్షకులకు రాబోయే మూడు నెలలు పండగే పండగ.. అక్టోబర్ చివరి వారం నుంచి మొదలయ్యే ఈ మూవీ ధమాకా.. సంక్రాంతి పండుగ వరకు నాన్‌స్టాప్‌గా కొనసాగనుంది. ప్రతీ వారం బాక్సాఫీస్ వద్ద డజన్ల కొద్దీ సినిమాలు పోటీ పడుతుండటంతో థియేటర్లలో వినోదాల జాతర కనిపించబోతోంది. బిగ్ స్టార్ హీరోల నుంచి క్రేజీ కాన్సెప్ట్ చిత్రాల వరకు ప్రతివారం విడుదల కానున్న ఆ సినిమాల ముచ్చట్లేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. అక్టోబర్ చివరి వారంలో కల్ట్ అండ్ కిల్లర్ హంగామా: అక్టోబర్ 30న బాక్సాఫీస్ ముందుకు వచ్చేందుకు మూడు విభిన్న చిత్రాలు సిద్ధమయ్యాయి. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కిన 'ఆదర్శ కుటుంబం - హౌస్ నెం.47'అలాగే మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన 'కల్ట్' చిత్రాలు విడుదలవుతున్నాయి. వీటితో పాటు జ్యోతి పూర్వాజ్, పూర్వాజ్ లీడ్ రోల్స్‌లో మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు నటించిన సెన్సేషనల్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కిల్లర్' కూడా అక్టోబర్ 30న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. నవంబర్ మొదటి వారంలో పౌరాణికాల నుంచి డబ్బింగ్ సందడి: నవంబర్ మొదటి వారంలో పెద్ద సినిమాలు క్యూ కట్టాయి. నవంబర్ 5న నితీష్ తివారీ భారీ పౌరాణిక చిత్రం 'రామాయణం: పార్ట్ 1' 3డీలో రాబోతోంది. నవంబర్ 6 దీపావళి కానుకగా సూర్య, నజ్రియా నాజిమ్, నస్లెన్ నటిస్తున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'సీన్'మూవీతో పాటు ఇక యూత్‌ఫుల్ మూవీ 'సమ్మర్ హాలిడేస్', సుందర్ సి దర్శకత్వంలో నయనతార నటించిన భక్తి వినోదాత్మక చిత్రం 'మహాశక్తి విడుదల కానున్నాయి. నవంబర్ 12, 13 తేదీల్లో అరడజనుకు పైగా సినిమాలు: నవంబర్ 12న శర్వానంద్, డింపుల్ హయాతి నటించిన పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి', సాయి అనీష్, అనస్వరా రాజన్ ల 'ఇట్లు అర్జున', 'చంద్రయాన్', 'హఃశ', అలాగే రాకేష్ వర్రె ప్రొడక్షన్‌లో వస్తున్న 'మాయా లేడి' సినిమాలు వస్తున్నాయి. ఇక నవంబర్ 13న మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన క్రైమ్ కామెడీ 'దొంగ నా కొడుకు', బిందు మాధవి సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ 'డార్క్ చాక్లెట్', శివ కందుకూరి 'టాల్కమ్ పౌడర్' ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. నవంబర్ 19, 20 తేదీల్లో ఈఎన్ఈ సీక్వెల్ అండ్ మల్టీస్టారర్స్: నవంబర్ 19న తరుణ్ భాస్కర్ దైరెక్షన్‌లో 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ 'ఈఎన్ఈ రిపీట్' రిలీజ్ అవుతోంది. నవంబర్ 20న దుల్కర్ సల్మాన్ 'ఆకాశంలో ఒక తార', మమ్ముట్టి, ధనుష్, సాయిపల్లవి కాంబోలో రాబోతున్న 'ఓఎమ్ చాప్టర్ 1 ఉధిరం', ఇక తమిళ-తెలుగు బైలింగువల్ 'సత్యవాన్ సావిత్రి' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. నవంబర్ 27న ప్యాన్ ఇండియా అండ్ యాక్షన్ థ్రిల్లర్స్: నవంబర్ 27న బెల్లంకొండ సాయి శ్రీనివాస్, సంయుక్త మీనన్ జంటగా నటించిన సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ 'హైందవ' థియేటర్లలోకి రానుంది. ఇక దాంతో పాటు నేషనల్ క్రష్ రష్మిక మందన్న గిరిజన యోధురాలిగా నటించిన ప్యాన్-ఇండియా చిత్రం 'మైసా' మరియు 'హై' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పోటీ పడనున్నాయి. డిసెంబర్ మొదటి రెండు వారాల లైనప్: డిసెంబర్ 4న అక్కినేని నాగచైతన్య 'వృషభకర్మ', నితిన్ 'అలియాస్ రుక్మిణి', 'లెగసీ', 'ట్రైన్' సినిమాలు వస్తున్నాయి. ఆ తర్వాత డిసెంబర్ 11న ఇదుపు కాయితం', 'భూతం ప్రేతం' చిత్రాలు విడుదల కానున్నాయి. డిసెంబర్ 17, 18 తేదీల్లో హాలీవుడ్ విజువల్ వండర్స్: డిసెంబర్ 17న మార్వెల్ మోస్ట్ అవేటెడ్ ఎపిక్ 'అవెంజర్స్: డూమ్స్‌డే' భారతదేశంలో ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఘనంగా విడుదల కాబోతోంది. ఇక డిసెంబర్ 18న డెనిస్ విల్నెయువ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'డ్యూన్: పార్ట్ త్రీ' థియేటర్లలోకి రానుంది. డిసెంబర్ క్రిస్మస్ వీక్‌లో స్టార్ హీరోల హంగామా: ఇక డిసెంబర్ 24, 25 తేదీల్లో క్రిస్మస్ పండుగ రేసులో నటసింహం నందమూరి బాలకృష్ణ 'దాదా', నాగార్జున-టబు ల 'కింగ్ 100', ఇక షారుఖ్ ఖాన్ హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'కింగ్', అలాగే కిరణ్ అబ్బవరం 'రియాలిటీ', మరియు హాలీవుడ్ క్రేజీ ఫ్రాంచైజ్ 'జుమాంజి 3' సినిమాలు థియేటర్లను కుదిపేయడానికి వస్తున్నాయి. జనవరి ప్రారంభంలో మహాకాళి అండ్ సంక్రాంతి రచ్చ: జనవరి 8న 'మహాకాళి' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఇక అసలైన పండుగ సంక్రాంతి పోరు న భూతో న భవిష్యతి అన్నట్లు సాగనుంది.. జనవరి 12న వెంకటేష్-కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ కాంబో మూవీతో పాటు సాయి దుర్గా తేజ్ పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటిగట్టు' రిలీజ్ కానున్నాయి.ఇక జనవరి 13న మెగాస్టార్ చిరంజీవి-బాబీ కాంబినేషన్‌లో వస్తున్న మైండ్ బ్లాకింగ్ చిత్రం 'కాకా' థియేటర్లలో దిగనుంది.ఇక జనవరి 14న శర్వానంద్ 'జార్జ్ క్రిస్' మరియు శ్రీవిష్ణు నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'ఫ్యామిలీ ప్యాక్' సినిమాలు సంక్రాంతి ముగింపు హంగామాగా రానున్నాయి. ఇక వారానికి రెండు మూడు సినిమాలు కాదు.. ఏకంగా అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతుండటంతో 2026 అక్టోబర్ చివరి నుండి 2027 జనవరి సంక్రాంతి వరకు ప్రేక్షకులకు నాన్‌స్టాప్ సినిమా జాతర ఖాయంగా కనిపిస్తోంది. మరి ఈ భారీ రేసులో ఏ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు క్రియేట్ చేస్తాయో వేచి చూడాల్సిందే..

ధర్మన్ మూవీకి భారీ ఓటీటీ డీల్.. జైలర్ 2 ఎఫెక్ట్?



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాస్తున్నారు. ఇటీవల 'జైలర్ 2'తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన ఆయన, ప్రస్తుతం అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో 'ధర్మన్' సినిమా చేస్తున్నారు. ఉలగనాయగన్ కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా ఈ సినిమా డిజిటల్ రైట్స్‌కు సంబంధించి ఇండస్ట్రీలో ఒక మైండ్ బ్లాకింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. రిలీజ్‌కు ముందే ఈ సినిమా ఓటీటీ బిజినెస్ రూ.150 కోట్లకు కుదిరిందనే ప్రచారం జరుగుతోంది. ఆ వివరాలు చుస్తే.. రూ.150 కోట్ల ఓటీటీ డీల్ ప్రచారం: కోలీవుడ్ మీడియా వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'ధర్మన్' మూవీ డిజిటల్ హక్కుల కోసం ప్రముఖ ఓటీటీ సంస్థ ఏకంగా రూ.150 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఇక రామ్ పోతినేని కీలక పాత్ర పోషిస్తుండటం, అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తుండటం ఈ సినిమాకు మరింత క్రేజ్ తెచ్చిపెట్టింది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రానున్న ఈ ప్రాజెక్ట్‌కు రిలీజ్‌కు ముందే ఈ రేంజ్ బిజినెస్ టాక్ రావడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓటీటీ మార్కెట్ గతం కంటే చాలా స్లో అయింది. పెద్ద సినిమాలకు కూడా ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు ఆచితూచి రేట్లు ఆఫర్ చేస్తున్నాయి. ఇక రాజమౌళి రూపొందిస్తున్న 'వారణాసి' చిత్రానికే రూ.250 కోట్ల బిజినెస్ టాక్ వచ్చినా, ఇంకా మార్కెటింగ్ సరిగ్గా అవ్వలేదని దాన్ని కూడా హోల్డ్‌లో పెట్టారనే ప్రచారం ఉంది. అలాంటి సమయంలో రజనీకాంత్ సినిమాకు రూ.150 కోట్లు ఆఫర్ చేయడం ఎంతవరకు నిజమనే అనుమానాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. 'జైలర్ 2' హిట్.. కమల్ హాసన్ బ్రాండ్: అయితే ఈ ఆఫర్ రావడానికి ప్రధాన కారణం 'జైలర్ 2' విజయమే అని ఇండస్ట్రీ నిపుణులు అంటున్నారు. రజనీకాంత్ వరుస హిట్‌లలో ఉండటంతో పాటు, రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కమల్ హాసన్ స్వయంగా నిర్మిస్తుండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై నమ్మకం పెరిగింది. ఇదే బ్యానర్‌లో శివకార్తికేయన్ 'సెయాన్' చిత్రం రూ.75 కోట్లకు, కమల్-అరుణ్ కుమార్ కాంబో సినిమా రూ.125 కోట్లకు ఓటీటీ డీల్స్ కుదుర్చుకున్నాయనే టాక్ ఉండటం ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. 'వారణాసి' లెక్కలు మారుతాయా?: ఒకవేళ 'ధర్మన్' సినిమాకు నిజంగానే రూ.150 కోట్ల ఓటీటీ డీల్ ఓకే అయితే, ముమ్ముందు రాబోయే రాజమౌళి 'వారణాసి' లాంటి పాన్-వరల్డ్ సినిమాల బిజినెస్ లెక్కలు ఏ రేంజ్ లో ఉంటాయోనని ట్రేడ్ వర్గాలు చర్చిస్తున్నాయి. సినిమా రిలీజ్ సమయానికి మార్కెట్ ప్రమోషన్లు పూర్తయితే ఓటీటీ రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇక మొత్తానికి చూస్తే, రజనీకాంత్-కమల్ హాసన్ లక్ కాంబినేషన్లో రాబోతున్న 'ధర్మన్' మూవీ పై ఓటీటీ వర్గాల్లో భారీ బజ్ నెలకొంది. రూ.150 కోట్ల డిజిటల్ డీల్ ప్రచారంపై త్వరలోనే నిర్మాతల నుంచి అధికారిక ప్రకటన వస్తే తప్ప క్లారిటీ రాదు. ఇక ఏది ఏమైనా, 2027 సంక్రాంతి రేసులో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి..

ప్రపంచానికి మన సంస్కృతి, రామాయణం గొప్పతనాన్ని గట్టిగా



రైజ్ ఆఫ్ ఎ లెజెండ్- చిత్రం గ్లోబల్ ఆడియన్స్ ముందుకు అడుగుపెట్టిన వేళ.. రాకింగ్ స్టార్ యష్ పలికిన మాటలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతున్నాయి. లాస్ ఏంజిల్స్‌లోని అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లో నిర్వహించిన ఈ గ్రాండ్ గ్లోబల్ ప్రీమియర్ వేడుకలో యష్ తన ఆలోచనలను ఎంతో పాజిటివ్‌గా, ఉద్వేగభరితంగా పంచుకున్నారు. శాండల్‌వుడ్ నుండి హాలీవుడ్ రెడ్ కార్పెట్ వరకు అతడు సాగించిన ప్రయాణం కేవలం ఒక నటుడి సక్సెస్ కథ మాత్రమే కాదు.. నమ్మకం, కష్టం ఉంటే ఎవరైనా అంతర్జాతీయ స్థాయిలో జెండా పాతవచ్చని నిరూపిస్తున్నారు. ఈ వేడుకలో వేదికపైకి రాగానే హాలీవుడ్ ప్రముఖులు, గ్లోబల్ మీడియా ముందు యష్ సాంప్రదాయబద్ధంగా పలికిన -నమస్కార- అనే మాట ఆయనకు తన కన్నడ మూలాలపై ఉన్న అపారమైన ప్రేమను, భారతీయుడిగా ఉన్న గర్వాన్ని చాటిచెప్పింది. ప్రఖ్యాత నిర్మాత నమిత్ మల్హోత్రా పరిచయం చేసిన అనంతరం యష్ మాట్లాడుతూ..--మనం ఎక్కడి నుంచి ప్రయాణం ప్రారంభించామనేది.. మనం ఎంతటి దూరాలకు చేరుకోగలమనే విషయాన్ని ఎన్నటికీ నిర్దేశించలేదు-- అంటూ ఎంతో స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. సాధారణ నేపథ్యం నుంచి వచ్చి గ్లోబల్ వేదికను ఏలుతున్న ఒక సాధారణ యువకుడి ప్రయాణానికి ఈ మాటలు అద్దం పడుతున్నాయి. భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో యష్ చూపిన చొరవ అభినందనీయం. రామాయణం గురించి అతడు మాట్లాడుతూ.. --ఇది కేవలం ఒక కథ కాదు. తరతరాలుగా మన గుండెల్లో పదిలంగా దాచుకుని.. తర్వాతి తరాలకు అందిస్తున్న అమూల్యమైన సంస్కృతి. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ వైభవమైన రామాయణ కావ్యాన్ని నేడు ప్రపంచానికి పరిచయం చేయడం మాకు ఎంతో గర్వకారణంగా ఉంది. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు... మన వారసత్వం ప్రపంచానికి ఏం అందించగలవో చాటిచెప్పే సందేశం ఈ సినిమా ద్వారా అందుతుంది-- అని పాజిటివ్ ఆలోచనలను షేర్ చేసారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో యష్ కేవలం రావణాసురుడిగా శక్తివంతమైన పాత్రను పోషించడమే కాకుండా, తన -మాస్టర్ మైండ్ క్రియేషన్స్- పతాకంపై నమిత్ మల్హోత్రాతో కలిసి సహ నిర్మాతగా బాధ్యతలు నిర్వర్తించారు. యష్ కంబైన్డ్ విజన్, ఆయన ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం వల్లే ఈ ప్రాజెక్ట్ ఇంత భారీ స్థాయిలో సాకారమైందని నమిత్ మల్హోత్రా కొనియాడారు. మొదటిసారి లాస్ ఏంజిల్స్‌లో కలిసినప్పుడే యష్ చెప్పిన మాటలు, ఆయనకున్న క్లారిటీనే తమ ఇద్దరినీ భాగస్వాములుగా మార్చిందని చెప్పడం యష్ లీడర్‌షిప్ క్వాలిటీస్‌కు అద్దం పడుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన ప్రతి ఒక్కరూ తమ పాత్రలకు ప్రాణం పోసారు. రణ్‌బీర్ కపూర్ (శ్రీరాముడు), సాయి పల్లవి (సీతాదేవి), యష్ తన భార్య రాధికా పండిట్‌తో కలిసి హాజరైన ఈ ప్రీమియర్ వేడుకలో భారతీయులందరినీ గర్వపడేలా చేశారు. హాలీవుడ్ దైరెక్టర్లు, టెక్నీషియన్లు భారతీయ సాంప్రదాయ దుస్తుల్లో రెడ్ కార్పెట్‌పై మెరిసిపోవడం భారతీయ సినిమా సాధించిన గొప్ప విజయంగా నిలిచింది. నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ఐదు ప్రధాన భాషల్లో విడుదల కానున్న -రామాయణం-, యష్ నాయకత్వంలో అంతర్జాతీయ వేదికపై భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed by M/s Sri Venkataramana Offset Printers Published by Syed Tajbaba on behalf of Syed Tajbaba,
Printed at Peddapalli and published at B-12 Ntpc Ramagundam,Editor SYED TAJBABA.